www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -305 మంగళవారం 10 ఫిబ్రవరి 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## ముదురుతున్న లోక్‌సభ వివాదం



- లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానానికి సిద్ధమైన విపక్షాలు
- ప్రధానిపై దాడి జరగొచ్చన్న స్పీకర్ వ్యాఖ్యలతో రాజుకున్న వివాదం
- 8 మంది కాంగ్రెస్ ఎంపీల సస్పెన్షన్‌తో మరింత పెరిగిన రాజకీయ వేడి

కేంద్ర ప్రభుత్వం, ప్రతిపక్షాల మధ్య తీవ్రమవుతున్న విభేదాల నేపథ్యంలో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు విపక్షాలు సిద్ధమవుతున్నాయి. పార్లమెంట్ సమావేశాల్లో చోటుచేసుకుంటున్న వరుస పరిణామాలు, ఇరుపక్షాల మధ్య అపనమ్మకం ముదరడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. మిగతా 2లో...

## రెండేళ్ల అభివృద్ధిని చూసి
# ఓటేయండి

### మీడియా సమావేశంలో గణాంకాలతో వెల్లడించిన సిఎం రేవంత్ రెడ్డి

- పట్టణాల అభివృద్ధి కేవలం కాంగ్రెస్‌తోనే సాధ్యం
- 12 ఏళ్ల బిజెపి పాలన, పదేళ్ల బిఆర్ఎస్ పాలన చూడండి
- రాష్ట్రంలో అనేక పథకాలతో అభివృద్ధి, సంక్షేమాన్ని చేపట్టాం
- మోడీకి మున్సిపల్ ఎన్నికలకు సంబంధం ఏమిటో
- తెలంగాణ రూపాయి ఇస్తే..42 పైసలే వాపస్ వస్తున్నాయి
- ఉత్తరాది బీహార్, యూపిలతో పోలిస్తే దారుణమైన పరిస్థితి
- దక్షిణాది రాష్ట్రాలపై కక్షగట్టిన ప్రధాని మోడీ
- దక్షిణాది సొమ్ముతో ఉత్తరాది రాష్ట్రాలకు సోకు
- ఇద్దరు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు ఏం చేస్తున్నట్లు



హైదరాబాద్,**ఫిబ్రవరి 9 ప్రజావినికిడి,**
మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్‌కు ఓటేయాలని, దీంతో మున్సిపాలిటీల్లో అభివృద్ధికి ప్రభుత్వానికి అవకాశం ఉంటుందని సిఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలన, 12 ఏళ్ల మోడీ పాలన, రెండేళ్ల కాంగ్రెస్ పాలనను బేరీజు వేసుకుని అభివృద్ధికి పట్టం కట్టాలన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారం ముగిసిన వేళ సిఎం రేవంత్ రెడ్డి సోమవారం సాయంత్రం మీడియాతో మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికలకు మోడీకి సంబంధం ఏమిటని ప్రశ్నించారు. మోడీ ముఖం చూసి ఓటేయమని బిజెపి అడగడాన్ని ఎద్దేవా చేశారు. బిజెపి అధ్యక్షుడు ప్రచారంలో పాల్గొన్నా రాష్ట్రానికి ఒక్క పైసా ఉపయోగం లేదన్నారు. ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలా నిలుస్తూ భారీగా పన్నులు చెల్లిస్తున్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి దక్కాల్సిన వాటాలో తీవ్ర అన్యాయం జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. దక్షిణాది రాష్ట్రాలను చిన్నచూపు చూస్తూ ఉత్తరాది రాష్ట్రాలకు కేంద్రం పెద్దపీట వేస్తోందని ఆయన మండిపడ్డారు. ముఖ్యంగా పన్నుల పునఃపంపిణీలో కేంద్రం అనుసరిస్తున్న తీరును ఆయన గణాంకాలతో సహా ఎండగట్టారు. తెలంగాణ నుంచి మిగతా 2లో...

## విజయానికి క్రమశిక్షణే పునాది



- 'పరీక్షా పే చర్చ'లో దేశ నిర్మాణంపై విద్యార్థులకు మోదీ పాఠాలు
- వికసిత భారత్ గురించి విద్యార్థులు ఆలోచించడంపై ప్రధాని మోదీ హర్షం
- అన్నం వృథా చేయకపోవడం దేశ నిర్మాణంలో భాగమేనని సూచన
- 'పరీక్షా పే చర్చ'లో విద్యార్థులతో ముచ్చటించిన ప్రధాని మోదీ

10, 12వ తరగతి విద్యార్థులు ఇప్పటి నుంచే 'వికసిత భారత్' నిర్మాణం గురించి ఆలోచిస్తుండటం పట్ల ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. కేవలం పరీక్షలకే పరిమితం కాకుండా దేశ భవిష్యత్తు లక్ష్యాలపై యువత దృష్టి సారించడం గొప్ప విషయమని ఆయన అన్నారు. ఇవాళ 'పరీక్షా పే చర్చ 2026' రెండో ఎపిసోడ్‌లో భాగంగా ఆయన దేశవ్యాప్తంగా విద్యార్థులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో తమిళనాడులోని మిగతా 2లో...

## నియోజవర్గాల్లోని స్థితిగతులపై ర్యాంకింగ్స్

- టాప్‌లో విజయవాడ పశ్చిమ
- హిందూపురం-5, పిఠాపురం-10
- టాప్-13లోనూ లేని కుప్పం, మంగళగిరి
- చిట్టచివరి స్థానంలో గుంటూరు పశ్చిమ
- ప్రగతి నివేదిక విడుదల చేసిన చంద్రబాబు



## డిజిటల్ మోసాల పై సుప్రీం ఆగ్రహం

- సైబర్ దోపిడీ ద్వారా రూ.54 వేల కోట్లు స్వాహా
- చిన్న రాష్ట్రాల బడ్జెట్‌తో సమానం
- పరిహారానికి ప్రణాళిక రూపొందించాలి
- ఆర్బీఐకి న్యాయస్థానం ఆదేశం



న్యూఢిల్లీ,**ఫిబ్రవరి 9 ప్రజావినికిడి,**
సైబర్ దోపిడీ (డిజిటల్ మోసాల) ద్వారా రూ.54 వేలకోట్లకు పైగా స్వాహా కావడంపై సుప్రీంకోర్టు సోమవారం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది 'దోపిడీ, దొంగతనం'గా అభివర్ణించింది. సైబర్ మోసాలపై ఆర్బీఐ, బ్యాంకులు, టెలీకమ్యూనికేషన్ శాఖ (డీఓటీ)తో సంప్రదించి నాలుగు వారాల్లోగా ప్రామాణిక ఆపరేటింగ్ (ఎస్ఓటీ) ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించాల్సిందిగా కేంద్రాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. మిగతా 2లో...

## ఓటు కోసం నేతల పాట్లు

### ఎక్కడెక్కడో ఉన్న వారి కోసం ఆరా వచ్చేవారికి ఆఫర్లతో రప్పించే యత్నం

నిజామాబాద్,,**ఫిబ్రవరి 9 ప్రజావినికిడి,**
మున్సిపాలిటీ ఎన్నికలకు ఒక్కరోజే సమయం ఉండడంతో ఓట్లు వేసే వారి గురించి అభ్యర్థులు ఆరా తీస్తున్నారు. ఉపాధి, ఉద్యోగాల కోసం వెళ్లిన వారిని రప్పించేందుకు రంగంలోకి దిగారు. బరిలో ఉన్న అభ్యర్థులు తమ వార్డులోని ఓటర్లు ఎక్కడెక్కడ ఉన్నారు.. ఎవరు ఇతర ప్రాంతాలకు వలస మిగతా 2లో...




## కాంగ్రెస్ పార్టీది
# దండుపాళ్యం బ్యాచ్

### ఆరు గ్యారెంటీల అమలు ఏమాయే? : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

### పార్టీ అభ్యర్థులను గెలిపించాలంటూ ప్రజలకు విజ్ఞప్తి

-పరకాల,**ఫిబ్రవరి 9 ప్రజావినికిడి,**
కాంగ్రెస్ పార్టీది దండుపాళ్యం బ్యాచ్ అని, ఎన్నికల ముందు రాష్రానికి ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలు ఇప్పటికీ నెరవేర్చకుండా ప్రజలు నష్టపోయేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ఎన్నికల ముందు గ్యారెంటీల బాండ్ పేపరు రాసిచ్చారని.. ఇప్పటికీ వాటిని అమలు చేయలేక విఫలమయ్యార న్నారు. సోమవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలో బస్టాండు కూడలి నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్ వద్ద రోడ్ షోలో కేటీఆర్ మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి తెల్లారి లేస్తే కేసీఆర్‌ను తిట్టడమే తప్ప చేసిందేమీ లేదన్నారు. రేవంత్‌రెడ్డి నమ్మిన ప్రజలను నట్టేటా ముంచారని, అన్న వస్త్రం కోసం వస్తే ఉన్న వస్త్రం పోయిన చందంగా ప్రస్తుత పరిస్థితులు ఉన్నాయన్నారు.



# మూగబోయిన మైకులు

### రేపే 7 కార్పొరేషన్లు, 116 మున్సిపాల్టీల్లో ఎన్నికలు

### ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు

హైదరాబాద్,**ఫిబ్రవరి 9 ప్రజావినికిడి,**
తెలంగాణ మున్సిపల్ రెండో సాధారణ ఎన్నికల ప్రచారం సోమవారం సాయంత్రం ముగిసింది. ఆరు రోజుల పాటు మోగిన మైకులు మూగబోయాయి. ఈనెల 11న రాష్ట్రంలోని 116 మున్సిపాల్టీలు, 7 కార్పొరేషన్లకు పోలింగ్ జరగనుంది. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్, 13న ఓట్లను లెక్కిస్తారు. పోలింగ్‌లో ఏవైనా అవాంతరాలు జరిగితే 12నమిగతా 2లో...



## రాజకీయాలు కాదు.. అభివృద్ధి ముఖ్యం

### మధిరను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతా

### ఎన్నికల ప్రచార సభలో డిప్యూటి సిఎం భట్టి

ఖమ్మం,,**ఫిబ్రవరి 9 ప్రజావినికిడి, :** మధిర పట్టణ రూపురేఖలను పూర్తిగా మార్చే బాధ్యత తనదేనని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మధిరలో అండర్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని, ~



## ముదురుతున్న లోక్‌సభ వివాదం

(మొదటి పేజి తరువాయి)

కోయంబత్తూరుతో పాటు పలు ప్రాంతాల విద్యార్థులతో ప్రధాని సంభాషించారు. 2047 నాటికి దేశాభివృద్ధికి దోహదపడాలనే విద్యార్థుల ఆసక్తిని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా అభివృద్ధి చెందిన దేశాల పౌరులలో ఉండే క్రమశిక్షణను అలవర్చుకోవాలని సూచించారు. "ఇంట్లో భోజనం చేసేటప్పుడు ప్లేటులో ఒక్క మెతుకు కూడా వృథా చేయకుండా తినడం అలవాటు చేసుకోండి. ఇలా దేశంలోని ప్రతి ఒక్కరూ చేస్తే ఎంత ఆహారం ఆదా అవుతుందో ఊహించండి. ఇలాంటి చిన్న పనులే బలమైన, బాధ్యతాయుతమైన భారత నిర్మాణానికి పునాదులు వేస్తాయి" అని మోదీ విద్యార్థులకు వివరించారు. అలాగే ట్రాఫిక్ సిగ్నల్ వద్ద రెడ్ లైట్ పడినప్పుడు ఆగడం వంటి చిన్న విషయాలు కూడా వ్యక్తిగత క్రమశిక్షణకు నిదర్శనమని ప్రధాని తెలిపారు. స్ఫూర్తి, ప్రేరణ వంటివి విజయానికి కేవలం అదనపు హంగులు మాత్రమేనని, కానీ క్రమశిక్షణే దానికి అసలైన పునాది అని ఆయన స్పష్టం చేశారు. తొమ్మిదో విడతగా జరుగుతున్న ఈ కార్యక్రమానికి 4.5 కోట్లకు పైగా రిజిస్ట్రేషన్లు రావడం విశేషం. పరీక్షల ఒత్తిడిని తగ్గించడంతో పాటు దేశ ప్రగతిలో తమ పాత్ర గురించి విద్యార్థులను ఆలోచింపజేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం.

## విజయానికి క్రమశిక్షణేపునాది

(మొదటి పేజి తరువాయి)

గత గురువారం ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించాల్సి ఉండగా, విపక్షాల తీవ్ర నిరసనల మధ్య సభను స్పీకర్ అర్ధాంతరంగా వాయిదా వేశారు. 'ప్రధానిని లక్ష్యంగా చేసుకుని ప్రతిపక్ష ఎంపీలు ఏదో అనుకోనిది చేయొచ్చని సమాచారం అందింది' అని ఓం బిర్లా చెప్పడం వివాదానికి దారితీసింది. అంతకుముందు కొందరు మహిళా ఎంపీలు ప్లకార్డులతో ప్రధాని సీటు వద్దకు (ఆ సమయంలో ప్రధాని అక్కడ లేరు) వెళ్లారు. స్పీకర్ వ్యాఖ్యలను కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ "పూర్తి అబద్ధాలు" అని కొట్టిపారేశారు. "ప్రధాని ఇప్పుడు స్పీకర్ చాటున దాక్కుంటున్నారు... ఆయనకు ధైర్యం లేదు" అని ఆమె తీవ్రంగా విమర్శించారు. ఈ అవిశ్వాస తీర్మానంలో స్పీకర్‌కు వ్యతిరేకంగా మూడు ప్రధాన అంశాలను ప్రతిపక్షాలు హైలైట్ చేయనున్నాయి. మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ ఎంఎం నరవణే రాసిన పుస్తకంలోని కొన్ని భాగాలను చదివేందుకు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి అనుమతి నిరాకరించడం మొదటిది. అదే సమయంలో కాంగ్రెస్‌ను, గాంధీ కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకున్న పుస్తకాల నుంచి చదివేందుకు బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబేకు అనుమతి ఇవ్వడంపై విపక్షాలు మండిపడుతున్నాయి. నిబంధనలు ఉల్లంఘించిన దూబేపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నిస్తున్నాయి.

2020లో భారత్-చైనా సరిహద్దు వివాదంపై ఉన్న ఆ పుస్తక భాగాలను రికార్డుల్లో చేర్చాలని రాహుల్ పట్టుబట్టారు. తాను ఆ సమాచారానికి బాధ్యత వహిస్తానని లిఖితపూర్వకంగా ఇచ్చినా స్పీకర్ అంగీకరించలేదు. దీంతో సభలో తీవ్ర గందరగోళం చెలరేగింది. ఈ క్రమంలో నిరసన తెలిపిన 8 మంది కాంగ్రెస్ ఎంపీలను సమావేశాలు ముగిసే వరకు సస్పెండ్ చేశారు. "రాహుల్ గాంధీకి మాట్లాడే అవకాశం ఇవ్వలేదు. దీనిపై నిరసన తెలిపితే మమ్మల్ని సస్పెండ్ చేశారు. ఇది అంత పెద్ద నేరమా?" అని సస్పెండైన ఎంపీ అమరీందర్ రాజా వారింగ్ ప్రశ్నించారు. ఈ పరిణామాలతో పార్లమెంట్‌లో రాజకీయ వేడి మరింత పెరిగింది

## డిజిటల్ మోసాల పై సుప్రీం ఆగ్రహం

(మొదటి పేజి తరువాయి)

పలు చిన్న రాష్ట్రాల బడ్జెట్ల మొత్తం కన్నా డిజిటల్ మోసం ద్వారా స్వాధీనం చేసిన నగదు ఎక్కువని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోమాల్య బాగ్చి, జస్టిస్ ఎన్‌వి అంజరియాతో కూడిన ధర్మాసనం తెలిపింది. బ్యాంకు అధికారుల కుట్ర లేదా నిర్లక్ష్యం కారణంగా ఇటువంటి నేరాలు జరగవచ్చని వివరించింది. ఆర్బీఐ, బ్యాంకుల నుంచి సకాలంలో చర్యలు అవసరమని సూచించింది. ఆర్బీఐ, టెలికాం శాఖ (డీఓటీ) సూచనలు, ప్రామాణిక ఆపరేటింగ్ విధానాలను పరిగణనలోకి తీసుకుని నాలుగు వారాల్లోగా ముసాయిదా అవగాహన ఒప్పందాన్ని రూపొందించాలని హోంశాఖను ఆదేశించింది. సైబర్-ఆధారిత మోసాలను నిరోధించడానికి డెబిట్ కార్డులను తాత్కాలికంగా నిలిపివేసేందుకు బ్యాంకులు చర్యలు చేపట్టేలా ఎస్‌ఓపీని ఆర్బీఐ రూపొందించిందని తెలిపింది. సైబర్ అరెస్ట్ కేసులను గుర్తించాలని సీబీఐని ఆదేశించింది. గుర్తించిన డిజిటల్ అరెస్టు కేసుల్లో దర్యాప్తును కొనసాగించడానికి సీబీఐకి అనుమతినివ్వాలని గుజరాత్, ఢిల్లీ ప్రభుత్వాలను కోరింది. డిజిటల్ అరెస్ట్ కేసుల్లో పరిహారం అందించడానికి ఒక ప్రణాళికను (ఫ్రేమ్ వర్క్‌ను) రూపొందించడానికి ఆర్బీఐ, డీఓటీ ఇతరులు సంయుక్తంగా సమావేశాన్ని నిర్వహించాలని ఆదేశించింది. బాధితులకు పరిహారం మంజూరు చేయడంలో ఆచరణాత్మక, ఉదారవాద విధానం అవసరమని తెలిపింది. నాలుగు వారాల తర్వాత తదుపరి విచారణ చేపడతామని ఆదేశించింది. తదుపరి విచారణ తేదీలోపు తాజా స్టేటస్ నివేదికను సమర్పించాల్సిందిగా అధికారులను ఆదేశించింది.

## ఓటు కోసం నేతల పాట్లు

(మొదటి పేజి తరువాయి)

వెళ్లారని ఆరా తీస్తూ వారిని ప్రసన్నం చేసుకునేందుకు పరుగులు పెడుతున్నారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు ఒక్క రోజే ఉండడంతో గెలుపే లక్ష్యంగా ఓటర్లను తమ వైపు తిప్పుకునేలా పలువురు అభ్యర్థులు హామీలతో పాటు ఆఫర్లు ఇస్తున్నారు. గంపగుత్త ఓట్లను రాబట్టేందుకు కులసంఘాలకు భారీగా తాయిలాలతో గాలం వేసేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. పట్టణాల్లో ఓటర్లు వివిధ పనులో బీజీగా ఉంటుండడంతో అభ్యర్థులు తెల్లవారగానే ఓటర్ల ఇళ్లకు అభ్యర్థులు తమ అనుచరగణంతో కాలనీల్లోని పలువురి ఇళ్లకు వెళ్లి ఓట్లు అడుగుతున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న వాహనాల్లో ఆయా వార్డుల్లో ప్రధాన వీధుల్లో పర్యటిస్తూ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ఇంటింటికి తిరుగుతూ అభ్యర్థుల గుర్తులతో కూడిన కరపత్రాలను ఓటర్లకు అందిస్తూ తమకే ఓటు వేయాలని ప్రాధేయపడుతున్నారు. ఈనెల 11వ తేదీన జరిగే మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్ దేవుళ్ళు ఓటు వేసి ఎవరిని గెలిపిస్తారో వేచి చూడాల్సిందే. మున్సిపల్ ఎన్నికల్లో ఒక్కో ఓటు కీలకం కానుంది. ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న అభ్యర్థులు ఒక్కో ఓటు కోసం పడరాని పాట్లు పడుతున్నారు. అభ్యర్థులు మున్సిపల్ ఎన్నికల్లో ప్రతీ ఓటు తమకే పడేలా ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఓటరు జాబితాలో నమోదైన ఓటర్ల ఇంటింటికి అభ్యర్థులు వెళ్లి ప్రచారం చేస్తున్నారు. ఉద్యోగాలు, ఉపాధి రీత్యా ఇతర పట్టణాలకు ప్రాంతాలకు వలస వెళ్లిన పట్టణ ఓటర్లను రప్పించేందుకు అభ్యర్థులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఓటరు జాబితాలో నమోదై స్థానికంగా ఉండని వారిని తమవైపు తిప్పుకునేందుకు అభ్యర్థులు ప్రయత్నాలు చేస్తున్నారు. తమ మద్దతుదారులు ఎవరెవరు ఎక్కడ ఉన్నారనే వివరాలను సేకరించి వారితో రోజుకు ఒకసారైన మాట్లాడుతూ తమకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థిస్తున్నారు. ఎక్కువ మంది ఓటర్లు ఉంటే వారి వద్దకు తమ సన్నిహితులను పంపిస్తున్నారు. ఎన్నికల్లో తమకు ఓటు వేసే విధంగా వ్యక్తి గతంగా ముఖాముఖీగా మాట్లాడిస్తున్నారు. ముగ్గురు, నలుగురు, అంతకంటే ఎక్కువ మంది ఓటర్లు ఉంటే ప్రత్యేక వాహనాలు సమకుర్చేందుకు సిద్ధవుతున్నారు. ఒకరిద్దరు ఓటర్లు ఉన్నా వారు కోరితే వాహన సదుపాయం కల్పిస్తామని, లేదంటే రాకపోకలకు రవాణా ఖర్చులతో పాటు ఇతర ఖర్చులు ముందుగానే అందిస్తామని చెబుతున్నారు.

## కాంగ్రెస్ పార్టీది దండుపాళ్యం బ్యాచ్

'మార్పు.. మార్పు.. అన్న ప్రజలారా ఈరోజు ఆగమయ్యారా' అని కేటీఆర్ ప్రజలను అడిగారు. ఏ హామీని నెరవేర్చని కాంగ్రెస్‌కు ఈ ఎన్నికల్లో ఓటు ఎందుకు వేయాలని రేవూరి ప్రకాష్‌రెడ్డిని నిలదీయాలన్నారు. పరకాల మున్సిపాలిటీలోని 22 వార్డుల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కేటీఆర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నర్సంపేట నియోజకవర్గంలో ఎన్ని తండాలు ఉన్నాయో రేవూరి ప్రకాశ్‌రెడ్డికి తెలియదని, ఆయన ఏం అభివృద్ధి చేశారో అక్కడి ప్రజలు చెబుతారని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఇప్పుడు పరకాల అభివద్ధి చేస్తానని, ఎంతో చరిత్ర గల పరకాలను నిర్వీర్యం చేయడానికి పూనుకున్నాడని విమర్శించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్, గండ్ర రమణారెడ్డి, నన్నపనేని నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలు కాదు.. అభివృద్ధి ముఖ్యం

హైదరాబాద్ తరహాలో మోడరన్ మహాప్రస్థానం శ్మశానవాటిక నిర్మాణానికి ప్రణాళికలు రూపొందిస్తున్నా మని తెలిపారు. మధిరకు కావాల్సింది రాజకీయాలు కాదని, కేవలం అభివృద్ధి మాత్రమేనని భట్టి విక్రమార్క ఉద్ఘాటించారు. ఖమ్మం జిల్లాలోని మధిర మున్సిపాలిటీలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భట్టి విక్రమార్క భారీ రోడ్ షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మధిర పట్టణ అభివృద్ధిపై కీలక వ్యాఖ్యలు చేశారు. గత 10 సంవత్సరాలుగా మధిర మున్సిపాలిటీలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదన్నారు. ప్రజల ఆశీస్సులు, సహకారంతో మధిర మున్సిపాలిటీలోని అన్ని వార్డులను కైవసం చేసుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అభ్యర్థుల గెలుపు రాజకీయాల కోసం కాదని.. అభివృద్ధి కోసమే అని చెప్పారు. అన్ని వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్-టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. డబ్బు ప్రధానం కాదని.. అభివృద్ధే ప్రధానమని, వ్యక్తులకన్నా వ్యవస్థలే ముఖ్యమని డిప్యూటీ సీఎం వివరించారు. మధిర మున్సిపాలిటీని రాష్ట్రానికి మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ఆయన హామీ ఇచ్చారు.

# బర్డ్ ఫ్లూ కలకలం- 24వేల కోళ్ల మృతి

**అన్నమయ్య ,ఫిబ్రవరి 9 ప్రజావినికిడి,**

ఏపీలోని అన్నమయ్య జిల్లాలో బర్డ్ ఫ్లూ వైరస్ మరోసారి తీవ్ర కలకలం సృష్టిస్తోంది. సదుం మండలంలోని మూడు గ్రామాల్లో వేలాది కోళ్లు అంతుచిక్కని రీతిలో మరణించడం స్థానికంగా ఆందోళనకు దారితీసింది. అధికారిక లెక్కల ప్రకారమే దాదాపు 24 వేలకు పైగా కోళ్లు మృత్యువాత పడ్డాయి. ఈ పరిణామంతో జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమై నివారణ చర్యలు చేపట్టింది. వివరాల్లోకి వెళితే.. సదుం మండలంలోని పుట్టవాండ్లపల్లె, కంభంవారిపల్లె, అమ్మగారిపల్లె గ్రామాల్లోని కోళ్ల ఫారాల్లో గత కొన్ని రోజులుగా కోళ్లు భారీ సంఖ్యలో చనిపోతున్నాయి. దీంతో అనుమానం వచ్చిన పశుసంవర్ధక శాఖ అధికారులు రంగంలోకి దిగారు. మరణించిన కోళ్ల నుంచి నమూనాలను సేకరించి మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో ఉన్న హై సెక్యూరిటీ యానిమల్ డిసీజ్ డయాగ్నోస్టిక్ ల్యాబ్‌కు పరీక్షల నిమిత్తం పంపించారు. ఈ పరీక్షల్లో బర్డ్ ఫ్లూ వైరస్ ఉన్నట్లు నిర్ధారణ అయింది. అమ్మగారిపల్లె, పుట్టవారిపల్లె గ్రామాల్లో కోళ్ల మృతికి బర్డ్ ఫ్లూనే కారణమని స్పష్టమైందని, కంభంవారిపల్లె నివేదిక రావాల్సి ఉందని జిల్లా పశుసంవర్ధక శాఖ జేడీ గుణశేఖర్ పిళ్లై వెల్లడించారు. ఈ పరిణామాలపై జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు తక్షణమే కఠిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, పోలీస్, వైద్య ఆరోగ్య, పంచాయతీరాజ్ శాఖల సమన్వయంతో గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బర్డ్ ఫ్లూ కారణంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తరఫున నష్టపరిహారం అందిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు జిల్లా కేంద్రంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. తమ ప్రాంతంలో కోళ్లు గానీ, ఇతర పక్షులు గానీ అసాధారణ రీతిలో మరణిస్తే వెంటనే 70139 14401 లేదా 93982 62752 నంబర్లకు సమాచారం అందించాలని అధికారులు ప్రజలను కోరారు.

**కోడి మాంసం తినొచ్చా?.. వైద్యులు ఏం చెబుతున్నారంటే!**

మరోవైపు బర్డ్ ఫ్లూ విషయంలో ప్రజలు అనవసరంగా ఆందోళన చెందవద్దని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఈ వైరస్ కోళ్ల నుంచి మనుషులకు సోకే అవకాశాలు చాలా అరుదని స్పష్టం చేశారు. అయితే, మాంసాన్ని 100 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువ ఉష్ణోగ్రత వద్ద బాగా ఉడికించి తినడం సురక్షితమని తెలిపారు. ముందుజాగ్రత్త చర్యగా, వైరస్ ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలు కనీసం 10 రోజుల పాటు కోడిమాంసం, గుడ్లకు దూరంగా ఉండటం మంచిదని సలహా ఇస్తున్నారు.

# రెండేళ్ల అభివృద్ధిని చూసి ఓటేయండి

(మొదటి పేజి తరువాయి)

కేంద్రానికి వెళ్తున్న ప్రతి రూపాయికి ప్రతిఫలంగా రాష్ట్రానికి కేవలం 42 పైసలు మాత్రమే తిరిగి వస్తున్నాయని, ఇది రాష్ట్ర ప్రయోజనాలపై గొడ్డలి పెట్టు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర పన్నుల వాటా పంపిణీలో ఉత్తరాది రాష్ట్రాలకు అందుతున్న నిధులపై సీఎం రేవంత్ రెడ్డి విరుచుకుపడ్డారు. తెలంగాణ వంటి అభివృద్ధి చెందుతున్న రాష్ట్రానికి నుంచి నిధులను సేకరించి, ఇతర రాష్ట్రాలకు కట్టబెడుతున్నారని ఆయన విమర్శించారు. ఉత్తరప్రదేశ్ రూపాయి పన్ను చెల్లిస్తే కేంద్రం ఆ రాష్ట్రానికి 2 రూపాయలు తిరిగి ఇస్తోందని, ఇక బీహార్ విషయానికొస్తే రూపాయికి బదులుగా ఏకంగా 6 రూపాయలు నిధులుగా వెళ్తున్నాయని ఆయన వివరించారు. ఈ స్థాయి వివక్షపై తెలంగాణ నుంచి గెలిచిన బీజేపీ ఎంపీలు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎప్పుడైనా పార్లమెంట్‌లో నోరు మెదిపారా అని ఆయన నిలదీశారు. రాష్ట్రం నుంచి 8 మంది ఎంపీలను గెలిపించినందుకు తెలంగాణకు మీరు చేసిన మేలేమిటని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు పైకి విమర్శలు చేసుకుంటున్నప్పటికీ, లోపల మాత్రం ఆ రెండు పార్టీలు ఒక్కటేనని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గతంలో కేంద్రం ప్రవేశపెట్టిన వివాదాస్పద రైతు వ్యతిరేక చట్టాలకు బీఆర్ఎస్ బేషరతుగా మద్దతు తెలిపిందని ఆయన గుర్తు చేశారు. అంతేకాకుండా, నోట్ల రద్దు సమయంలో కేసీఆర్ అసెంబ్లీని ప్రత్యేకంగా ఏర్పాటు చేసి మరీ ప్రధాని మోదీని అభినందించిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. మోదీ ప్రేమలో అమరత్వం పొందుతానని గతంలో కేసీఆర్ చెప్పలేదా అని ఆయన ఎద్దేవా చేశారు. పిల్లి కళ్లు మూసుకొని పాలు తాగినట్లుగా వీరిద్దరి మధ్య ఉన్న అనుబంధం బయటపడదని అనుకుంటున్నారని, కానీ బీఆర్ఎస్ , బీజేపీ మధ్య పక్కాగా 'క్విడ్ ప్రో కో' ఒప్పందం నడుస్తోందని ఆయన ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి అక్రమాలపై కేంద్ర దర్యాప్తు సంస్థలు ఎందుకు మౌనంగా ఉన్నాయని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. అత్యంత ఖరీదైన ఫార్ములా-ఈ కారు రేస్ అక్రమాలకు సంబంధించిన ఫైల్స్ ఈడీ వద్ద ఉన్నా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని నిలదీశారు. అలాగే, కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన భారీ అవినీతిపై సీబీఐకి ఫిర్యాదు చేసినా కేంద్రం ఉదాసీనంగా వ్యవహరించడం వెనుక ఉన్న మర్మమేమిటని అడిగారు. బీఆర్ఎస్ నాయకులను కాపాడేందుకే బీజేపీ ఈ కేసులను అటకెక్కించిందని రేవంత్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. తెలంగాణ ప్రజల హక్కుల కోసం తన ప్రభుత్వం పోరాటం కొనసాగిస్తుందని, కేంద్రం నుంచి రావాల్సిన ప్రతి పైసాను సాధించుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో త్రిముఖ పోరు నెలకొందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భవిష్యత్తును ఆలోచించుకొని ఓటు వేయాలని ప్రజలను కోరారు. 12 ఏళ్లుగా కేంద్రంలో ఉన్న భాజపా.. తెలంగాణకు ఏమైనా ప్రాజెక్టులు మంజూరు చేసిందా? అని ప్రశ్నించారు. పాలమూరు-రంగారెడ్డిని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటిస్తామని ప్రధాని మోదీనే స్వయంగా హామీ ఇచ్చారు. వాటి గురించి చెప్పట్లేదు.. కానీ, మోదీని చూసి ఓటేయాలని భాజపా నేతలు అడుగుతున్నారు. వరదల్లో నీటమునిగిన వస్తువులన్నీ కేంద్రం నుంచి నిధులు తెచ్చి తిరిగిస్తామని గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బండి సంజయ్ హామీ ఇచ్చారు. ఆ హామీని నమ్మి ఆ పార్టీకి చెందిన 50 మందిని కార్పొరేటర్లుగా గెలిపించారు. ఎన్నికలయ్యాక అడిగితే.. వస్తువులకు బీమా ఉంటుందని బండి సంజయ్ మాటమార్చారు. తెలంగాణకు రూ.లక్షల కోట్లు ఇచ్చామని భాజపా నేతలు చెబుతున్నారు. దీనిపై సీఎస్‌ను వివరణ అడిగితే.. మనం రూపాయి చెల్లిస్తే.. కేంద్రం 42 పైసలు ఇస్తోందని చెప్పారు. కేంద్రానికి వచ్చే పన్నుల్లో దక్షిణాది రాష్ట్రాలే 40 శాతానికి పైగా చెల్లిస్తున్నాయి. తెలంగాణకు వచ్చిన ఐటీఐఆర్ ప్రాజెక్టును రద్దు చేశారు.

# నియోజవర్గాల్లోని స్థితిగతులపై ర్యాంకింగ్స్

**అమరావతి, ,ఫిబ్రవరి 9 ప్రజావినికిడి,**

విజయవాడ పశ్చిమ నియోజకవర్గం వివిధ రంగాల్లో అద్భుత పనితీరు కనబర్చి నూటికి 93 మార్కులతో ఏ ప్లస్ గ్రేడ్ సాధించింది. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో మొదటి స్థానంలో నిలిచింది. హిందూపురం 5వ స్థానంలో, పిఠాపురం 10వ స్థానంలో నిలవగా, కుప్పం, మంగళగిరికి తొలి-13 స్థానాల్లో చోటు దక్కలేదు. రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గాల్లోని స్థితిగతులపై నివేదిక ఆధారంగా ప్రభుత్వం ర్యాంకింగ్స్ ఇచ్చింది. ఎమ్మెల్యేల పనితీరును బట్టి ఎమ్మెల్యేలకు వచ్చిన ర్యాంకులుగా వీటిని చూడరాదని స్పష్టం చేసింది. ఆయా జిల్లాలు, నియోజకవర్గాల్లో ఉన్న వనరుల ఆధారంగా 141 నుంచి 69 సూచికలను పరిగణనలోకి తీసుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ నివేదికను విడుదల చేశారు. మంత్రులు, కార్యదర్శుల సమావేశంలో ఈ ప్రగతి నివేదికపై సీఎం చర్చించారు.

మొత్తం 175 నియోజకవర్గాలకు 2026 జనవరి వరకు ఉన్న డేటా ఆధారంగా ర్యాంకింగ్‌లు ఇచ్చారు. నూటికి 90 శాతం కన్నా ఎక్కువ మార్కులు సాధిస్తే ఎక్సలెంట్ అని ఏ ప్లస్ గ్రేడ్ ఇచ్చారు. 75 నుంచి 89 శాతం మార్కులు సాధిస్తే గుడ్ అని ఏ గ్రేడ్, 50 నుంచి 74 శాతం సాధిస్తే మోడరేట్ అని బీ గ్రేడ్, 50 శాతం కన్నా తక్కువ సాధిస్తే పూర్ అని పేర్కొంటూ సీ గ్రేడ్ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఏ ప్లస్ సాధించిన నియోజకవర్గాలు 21, ఏ గ్రేడ్ సాధించినవి 153 ఉన్నాయి. బీ గ్రేడ్ సాధించిన నియోజకవర్గం ఒకే ఒక్కటి ఉండగా, సీ గ్రేడ్ సాధించిన నియోజకవర్గాలు ఏవీ లేకపోవడం గమనార్హం. విజయవాడ పశ్చిమ 93 మార్కులతో ఏప్లస్ గ్రేడ్ సాధించగా, తర్వాతి స్థానాల్లో వరుసగా గాజువాక (92 మార్కులు), కాకినాడ సిటీ (92 మార్కులు), విజయవాడ తూర్పు, హిందూపురం, పెనుకొండ, కదిరి, విశాఖపట్నం పశ్చిమ, మాడుగుల, పిఠాపురం, రామచంద్రాపురం, జగ్గంపేట, గోపాలపురం(ఎస్సీ) అన్నీ 91 మార్కులు సాధించి ఏ ప్లస్‌లో నిలిచాయి. కొండెపి (ఎస్సీ) 79 మార్కులు, కందుకూరు 78 మార్కులు, కావలి 78 మార్కులు, ఒంగోలు 77 మార్కులతో ఏ గ్రేడ్ సాధించాయి. జాబితాలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 73 మార్కులతో బీ గ్రేడ్‌తో చిట్టచివరి స్థానంలో నిలిచింది.

**జిల్లాల వారీగా ప్రగతి ఇలా..**

వ్యవసాయ-అనుబంధ, పారిశ్రామిక, సేవా రంగాలతో పాటు వివిధ రంగాల్లో వివిధ రంగాల్లో జిల్లాలు సాధించిన ప్రగతి ఆధారంగా ర్యాంకులు, గ్రేడ్‌లు కేటాయించారు. వ్యవసాయ, అనుబంధ రంగాల్లో కాకినాడ 94 మార్కులతో ఏ ప్లస్ గ్రేడ్ సాధించి మొదటి స్థానంలో నిలిచింది. ఆ తర్వాతి స్థానంలో శ్రీసత్యసాయి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలు నిలిచాయి. ఈ రంగంలో అల్లూరి సీతారామరాజు జిల్లా 69 మార్కులతో బీ గ్రేడ్‌తో అట్టడుగున నిలిచింది.

పారిశ్రామిక రంగంలో విశాఖపట్నం 99 మార్కులతో ఏ ప్లస్ గ్రేడ్ సాధించి అగ్రస్థానంలో నిలిచింది. ఆ తర్వాతి స్థానంలో అన్నమయ్య, పార్వతీపురం మన్యం నిలవగా, చిట్టచివరి స్థానంలో పశ్చిమ గోదావరి జిల్లా 38 మార్కులతో సీ గ్రేడ్ సాధించింది. ఏలూరు జిల్లా కూడా 48 మార్కులతో సీ గ్రేడ్‌తో చివరి నుంచి రెండో స్థానంలో నిలిచింది.

సేవా రంగంలో గుంటూరు జిల్లా 97 మార్కులతో ఏ ప్లస్ గ్రేడ్‌తో అగ్రస్థానంలో నిలిచింది. ఆ తర్వాతి స్థానాల్లో అనంతపురం, బాపట్ల 96, 95 మార్కులతో ఏ ప్లస్ గ్రేడ్ సాధించాయి. చివరి స్థానంలో చిత్తూరు జిల్లా 75 మార్కులతో ఏ గ్రేడ్ సాధించింది.

ఎస్డీజీ (సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ గోల్), ఆరోగ్య రంగాల్లో పల్నాడు, తిరుపతి జిల్లాలు మొదటి రెండు స్థానాల్లో నిలిచాయి. చివరి రెండు స్థానాల్లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, అల్లూరి సీతారామరాజు జిల్లాలు నిలిచాయి.

2024-25లో వ్యవసాయ, అనుబంధ రంగాల్లో 9.03 శాతం వృద్ధి సాధించగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 10.14 శాతం వృద్ధి అంచనా వేస్తున్నారు.

పారిశ్రామిక రంగంలో గత ఆర్థిక సంవత్సరంలో 8.05 శాతం వృద్ధి సాధించగా, ఈ ఏడాది 9.15 శాతం వృద్ధి అంచనా వేస్తున్నారు.

సేవా రంగంలో గత ఆర్థిక సంవత్సరంలో 8.7 శాతం వృద్ధి నమోదు కాగా, ఈ ఏడాది 10.67 శాతం వృద్ధిరేటు అంచనా వేస్తున్నారు. స్థూల విలువ జోడింపు గత ఏడాది 8.6 శాతం పెరగ్గా, ఈ ఏడాది 10.07 శాతం వృద్ధిరేటు అంచనా వేస్తున్నారు. జీఎస్‌డీపీ 8.27 శాతం నమోదు కాగా, ఈ ఏడాది 9.88 శాతం అంచనా వేస్తున్నారు. గత ఆర్థిక సంవత్సరంలో జాతీయ జీడీపీ 6.51 శాతం నమోదు కాగా, ఈ ఏడాది 7.4 శాతం అంచనా వేస్తున్నారు.

# మూగబోయిన మైకులు

(మొదటి పేజి తరువాయి)

రీ పోలింగ్ నిర్వహించనున్నారు.

ఫిబ్రవరి 14న మేయర్, డిప్యూటీ మేయర్, చైర్మెన్, వైస్ చైర్మెన్ ఎన్నిక కోసం సంబంధిత కలెక్టర్ నియమించిన అధికారి ప్రత్యేక సమావేశం కోసం నోటిఫికేషన్ విడుదల చేస్తారు. ఫిబ్రవరి 16న ప్రమాణ స్వీకారం అనంతరం ఎన్నిక నిర్వహిస్తారు. ఏదైనా కారణం చేత ఎన్నిక వీలు కాకుంటే మరుసటి రోజు ఫిబ్రవరి 17 నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి జనవరి 28 నుంచి 30 వరకు నామినేషన్లను స్వీకరించారు. జనవరి 31న నామినేషన్ల పరిశీలన, ఫిబ్రవరి 3న తుది అభ్యర్థుల జాబితా విడుదల చేశారు.

ఎన్నికలు జరుగుతున్న మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాల్టీల్లో 8,203 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. 52.43 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇందులో 25.62 మంది పురుష ఓటర్లు, 26.80 మంది మహిళా ఓటర్లు, 640 మంది ఇతరులు ఉన్నారు. బ్యాలెట్ పేపర్ విధానంలో జరుగుతున్న ఎన్నికల నిర్వహణకు 16,031 బ్యాలెట్ బాక్స్‌లు, 137 స్ట్రాంగ్ రూంలను ఏర్పాటు చేశారు.

అలాగే 136 లెక్కింపు కేంద్రాలను సిద్ధం చేశారు. ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా ఎన్నికలు నిర్వహించేందుకు 742 జోనల్ అధికారులు, 279 ఎఫ్ఎస్‌టీ, 381 ఎస్ఎస్‌టీ టీంలను ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది 1,379 రిటర్నింగ్ అధికారులు, 1,547 అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, 9,560 పోలింగ్ ఆఫీసర్స్, 31,428 అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్లు మొత్తం 45,316 మంది ఎన్నికల విధులు నిర్వహించనున్నారు.

చేసిన అభివృద్ధి, చేయాల్సిన పనులను ఎంత ఆర్భాటంగా ప్రచారం చేసినా చివరి రెండు రోజులు డబ్బు, మద్యం పంపిణీ చేయందే ఓట్లు రాలని విచిత్రమైన పరిస్థితి నేడు రాష్ట్రంలో నెలకొంది. ఈ క్రమంలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు తమ ట్రెండ్ మార్చి సైలెంట్ ప్రచారానికి తెరతీశారు. దాంతో చివరి రెండు రోజులు ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు మద్యం, డబ్బు, ఇతర తాయిలాల పంపిణీపై దృష్టి పెట్టారు. గెలుపోటములపై ప్రభావం చూపే అధికారం, కులం, తదితర అంశాలను తమకు అనుకూలంగా మల్చుకునేందుకు రాజకీయ పార్టీలు, అభ్యర్థులు వదులుకోవడం లేదు.

సద్దుమణిగిన హడావిడి

మున్సిపల్ ప్రచారంలో అన్ని పార్టీలు జోష్ మీద కనిపించాయి. ఫిబ్రవరి 3న అభ్యర్థుల తుది జాబితా ప్రకటించి గుర్తులు కేటాయించారు. 9వ తేది సాయంత్రం వరకు దాదాపు ఆరు రోజుల పాటు ప్రచారం సాగింది. పంచాయతీల్లోలాగా పెద్ద పెద్ద సభలు కాకుండా చిన్న చిన్న సమావేశాలు, కార్నర్ మీటింగ్‌లు, రోడ్‌షోలకు నేతలు ప్రాధాన్యత ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల మాదిరిగా ఆర్భాటంగా కాకుండా తమకున్న పరిధిలో అభ్యర్థులు ప్రచారం నిర్వహించారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
మంగళవారం 10 ఫిబ్రవరి 2026

## నోటీసులు ఇచ్చి కూల్చకపోవడం వెనక

# లంచాలే కారణమా.?



### అక్రమ షెడ్ కు సహకరించిన జోనల్ సిపి కృష్ణమోహన్..

### అక్రమ షెడ్లకు, నిర్మాణాలకు కాంగ్రెస్ నాయకుల అండదండలు..




**ప్రజావినికిడి, (కాప్రా):**
కాప్రా సర్కిల్ పరిధిలో భారీగా అక్రమ షెడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. ఫిర్యాదులు వచ్చిన పత్రికలో కథనాలు వచ్చిన టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. అక్రమ నిర్మాణాలు షెడ్లు,చూస్తుంటే లంచాలు తీసుకునే అధికారుల అవినీతికి నిలువెత్తు నిదర్శనంగా మారాయన్న ఆరోపణలు ఉన్నాయి.

కాప్రా సర్కిల్ పరిధిలోని రాధిక థియేటర్ రహదారిపై భారీ అక్రమ షెడ్ నిర్మాణం జరుగుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోకపోవడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. స్థానికుల ఫిర్యాదుతోపాటు పలు పత్రికల్లో వరుసగా కథనాలు వెలువడుతున్నప్పటికీ,జోనల్ సిపి కృష్ణమోహన్, సెక్షన్ ఆఫీసర్ నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది.రహదారి పై రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగించే విధంగా నిర్మిస్తున్న ఈ భారీ షెడ్‌కు సంబంధించి ఎలాంటి అనుమతులు లేవని గతంలో ఇదే స్థలంలో అక్రమ షెడ్ ఉండడంతో అందులో భారీ అగ్ని ప్రమాదం జరిగిందని అయిన ఏసీపి,సెక్షన్ ఆఫీసర్ అమ్ముడుపోయి తిరిగి అదే స్థలంలో భారీ షెడ్ నిర్మాణం పూర్తిగా సహకరించారని స్థానికులు పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకుల పేరు చెప్పి పగలు, రాత్రి తేడా లేకుండా నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి.జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్,టౌన్ ప్లానింగ్ అధికారులు మౌనం వహించడం వెనుక అవినీతి లావాదేవీలే కారణమా.? అనే ప్రశ్నలు ప్రజల్లో ఉత్పన్నమవుతున్నాయి. జోనల్ సిపి కృష్ణమోహన్ స్పందించకపోవడం ప్రజాస్వామ్య వ్యవస్థల పట్ల నిర్లక్ష్యాన్ని స్పష్టంగా చూపిస్తోంది. అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన విజిలెన్స్ అధికారులు కళ్లుమూసుకుని ఉండడం అనుమానాస్పదంగా మారింది.ప్రజా భద్రతకు ముప్పుగా మారుతున్న ఈ అక్రమ షెడ్ నిర్మాణంపై చర్యలు తీసుకోకపోవడం అధికారుల బాధ్యతారాహిత్యానికి పరాకాష్టగా మారిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ అక్రమ షెడ్ కారణంగా రహదారిపై ట్రాఫిక్ సమస్యలు పెరిగిపోయాయి. ప్రమాదాల ముప్పు పొంచి ఉందని, గతంలో భారీ అగ్ని ప్రమాదం జరిగిందని, వాహనదారులు, పాదచారులు ఆందోళన చెందుతున్నారు. అయిన సరే మున్సిపల్ శాఖ అధికార యంత్రాంగం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడం ప్రజల ఆగ్రహానికి కారణమవుతోంది.ఇప్పటికైనా జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్, ఉన్నతాధికారులు, జీహెచ్ఎంసీ కమిషనర్ స్పందించి అక్రమ షెడ్ నిర్మాణాన్ని తక్షణమే కూల్చివేయాలని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, అక్రమ షెడ్ నిర్మాణానికి సహకరించిన ఏసిపి,సెక్షన్ ఆఫీసర్లపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే,ఈ అక్రమ నిర్మాణాలు అధికారుల అండతోనే జరుగుతున్నాయనే అభిప్రాయం మరింత బలపడుతుందని హెచ్చరిస్తున్నారు.



### కాంగ్రెస్ నాయకుల అండతో అక్రమ షెడ్లు, అంతస్తుల నిర్మాణాలు

ఉప్పల్ నియోజకవర్గంలో అక్రమాలకు అవినీతికి కాంగ్రెస్ నాయకులు అండగా నిలవడం పై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలు, అక్రమ షెడ్లు జరుగుతున్న వాటిపై కాంగ్రెస్ నాయకులు మేమున్నామని అధికారులను బెదిరింపులకు పాల్పడుతున్నారని రాష్ట్రంలో మా ప్రభుత్వం అధికారంలో ఉంది అంటూ కాంగ్రెస్ నాయకులు అధికారులను బెదిరింపులకు గురి చేయడం పై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకుల తీరు రోజురోజుకీ దారుణంగా మారుతుందని ఏకంగా అవినీతి అక్రమాలను ప్రోత్సహించడమే వాళ్ళ లక్ష్యంగా మలుచుకున్నారని దానితో కాంగ్రెస్ పార్టీకి చెడ్డ పేరు వస్తుందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# పత్యర్థులకు సవాల్..

# షంషేర్ శంకర్..



**ఉప్పెనలా జనసంద్రం..**

**ఉప్పొంగిన ఉత్సాహం..**

**ప్రచారపు చివరి రోజున కాంగ్రెస్ భారీ ర్యాలీ..**

**ర్యాలీలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి..**

**కాంగ్రెస్ జనాలతో.. మువ్వన్నెల జెండాతో నిండిన రహదారులు..**

**విజయ సంకేతాన్ని ముందస్తుగా రుచి చూపిన ఎమ్మెల్యే వీర్లపల్లి..**

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
ఆకాశం చిల్లు పడిందేమో అన్నట్లు..భూమి తల్లి ఈ నిండేమో అనుకునేట్లు షాద్ నగర్ మున్సిపాలిటీ నలుమూలలా ఉన్న కాంగ్రెస్ దండులు కదిలి ముందుకు రావడంతో రహదారులు జన సంద్రమయ్యాయి.. చూపర్లను ఆశ్చర్యానికి గురిచేశాయి.. కాంగ్రెస్ బలాన్ని, పలగాన్ని చూపిస్తూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి ముందుకు కదలగా వారి వెంట మువ్వన్నెల జెండాల రెపరెపలతో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు షాద్ నగర్ పట్టణంలో పురపాలిక ఎన్నికల ప్రచారపు చివరి రోజున కనిపించిన దృశ్యం ఇది.

### కాంగ్రెస్ జన ప్రభంజనం.. చివరి రోజున ర్యాలీ

కావడంతో మున్సిపాలిటీలోని అన్ని వార్డుల నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, సామాన్య ప్రజలు తరలి వచ్చారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు మద్దతుగా జయ జయ నినాదాలు చేస్తూ రహదారిపై పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. ఈ భారీ ర్యాలీలో కాంగ్రెస్ నేతల ఆటపాటలు, జెండాల రెపరెపలు, నినాదాలు చూపర్లను ఎంతగానో ఆకట్టుకున్నాయి. 28 వార్డులలో గత కొన్ని రోజులుగా తన వ్యూహరచనల ద్వారా పార్టీకి అనుకూలమైన పరిస్థితులు తీసుకువచ్చి విజయాన్ని ఖాయం చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అందుకు సంకేతంగా చివరి రోజున ఈ భారీ ర్యాలీ నిర్వహించి అందరి దృష్టిని తన వైపుకు తిప్పుకున్నారు. భారీ ఎత్తున హాజరైన జనం కూడా కాంగ్రెస్ కు జేజేలు కొట్టారు. అత్యంత విజయవంతంగా కార్యక్రమం పూర్తయింది.ఇది కాంగ్రెస్ సాధించబోయే ఘనవిజయానికి సూచనగా అనిపించింది.

### భయం లేదు మిత్రమా..జయం మనదే.. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

కాంగ్రెస్ అభ్యర్థులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ విజయం ఖాయమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ప్రచారంలో భాగంగా బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, ప్రచారంలో ఏవార్డుకు వెళ్లినా ప్రజల నుంచి విపరీతమైన స్పందన వచ్చిందని అన్నారు.గత రెండేళ్లలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి చేరగని ముద్రవేశాయని, భవిష్యత్తులో అన్ని వార్డులలోనూ అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం చేస్తున్న సంక్షేమ పథకాలే ఆ పార్టీకి విజయాన్ని అందిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు.

### కాంగ్రెస్ కు ఎదురేలేదు.. మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి..

మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఎదురేలేదని మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి అన్నారు. ప్రచారంలో ప్రజల నుంచి వస్తున్న స్పందన చూస్తుంటే కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించడం ఖాయమని స్పష్టమవుతుందని వెల్లడించారు. అభ్యర్థులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి వారి మన్నలు అందుకున్నారని ప్రశంసించారు. ఘనవిజయం సాధించిన తర్వాత తిరిగి కృతజ్ఞతాపూర్వకంగా భారీ ర్యాలీ చేపట్టాలని ఆయన సూచించారు.

### ఉత్సాహంలో కాంగ్రెస్ అభ్యర్థులు

షాద్ నగర్ మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అధికార పార్టీకి చెందిన 28 మంది అభ్యర్థులు విజయంపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని రోజులుగా ముమ్మర ప్రచారం చేపట్టిన అభ్యర్థులు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో ప్రచారంలో ముందడుగు వేశారు. ప్రతిపక్షాలు ఇతర అభ్యర్థుల కన్నా ముందంజలో ఉన్నారు. ప్రచారం చివరి రోజు భారీ ఎత్తున పట్టణంలో ర్యాలీ నిర్వహించి ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. ఇంత పెద్ద భారీ ర్యాలీ చూసి పట్టణ ప్రజలు కూడా ఆశ్చర్యానికి గురయ్యారు. షంషేర్ శంకర్ అంటూ రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.










ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక


# పాత నేరస్తుడి అరెస్టు

## 80 గ్రాముల బంగారం,300 గ్రాముల వెండి స్వాధీనం చేసుకున్న నాగోల్ పోలీసులు..





**ప్రజావినికిడి,(నాగోల్):**
ఇంటి తాళాలు పగలగొట్టి రాత్రివేళల్లో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న పాత నేరస్తుడు అగు మండే విజయ్‌కుమార్‌ను నాగోల్ పోలీసులు అరెస్టు చేశారు. నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌరెల్లి గ్రామం,శ్రీ రుద్ర బృందావన్ కాలనీలో నివాసం ఉంటున్న డాక్టర్ నంద కిషోర్ ఇంట్లో జనవరిలో జరిగిన దొంగతనం కేసును పోలీసులు విజయవంతంగా చేధించారు.ఈ ఘటనలో బాధితుడు డాక్టర్ నంద కిషోర్ ఇంట్లో లేని సమయంలో ఇంటి తాళం పగలగొట్టి బంగారు,వెండి ఆభరణాలు, విలువైన వస్తువులు చోరీ చేసినట్లు దర్యాప్తులో తేలింది. నిందితుడి వద్ద నుంచి చోరీకి సంబంధించిన సొత్తును రికవర్ చేసినట్లు నాగోల్ పోలీస్ స్టేషన్ సీఐ మహమ్మద్ మక్బూల్ జానీ వెల్లడించారు.సీఐ మహమ్మద్ మక్బూల్ జానీ అందించిన సమాచారం వరకు వివరాలు ఇలా ఉన్నాయి.నిందితుడు విజయ్‌కుమార్ చర్లపల్లి జైలులో పరిచయం అయిన మరో పాత నేరస్తుడు డెరింగుల హరిబాబుతో కలిసి మేడ్చల్, పఠాన్‌చేరు,కీసర, మేడిపల్లి,నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రివేళల్లో ఇంటి తాళాలు పగలగొట్టి వరుస దొంగతనాలకు పాల్పడినట్లు గుర్తించినట్లు తెలిపారు.నిందితుడి నుంచి 8 తులాల బంగారం,మూడు గ్రాముల వెండి, 8 చేతి గడియారాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ వివరించారు.అరెస్టు అనంతరం నిందితుడిని సోమవారం కోర్టులో హాజరుపరిచి, న్యాయమూర్తి ఆదేశాల మేరకు జైలుకు తరలించినట్లు సీఐ తెలిపారు.ఈ కేస్. ను చెందించడం లొ కృషి చేసిన ఎస్ ఐ శివ నాగ ప్రసాద్, హేడ్ కాన్స్టేబుల్ శంషాద్దీన్, క్రైమ్ కాన్స్టేబుల్ సుభాష్,సాయిష్ ను సి ఐ అభినందించారు.

## డివిజన్ అభివృద్ధిలో భాగంగా పలు కాలనీలలో శంకుస్థాపన.. కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**సోమవారం రోజు బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ అభివృద్ధిలో భాగంగా వర్షపు నీటి పైప్ లైన్ మరియు సీసీ రోడ్ల నిర్మాణం కొరకు ఏర్పాటుచేసిన శంకుస్థాపన కార్యక్రమంలో బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పాల్గొనడం జరిగింది.
1.పంచాయతీరాజ్ టీచర్స్ కాలనీలో 25.00 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణం..
2. బి.యన్ రెడ్డి నగర్ కాలనీలో 21.30 లక్షల రూపాయలతో సిసి రోడ్ల నిర్మాణం..
3.బి.యన్ రెడ్డి నగర్ కాలనీలో వర్షపు నీటి పైప్ లైన్ కొరకు 53.00 లక్షల రూపాయలు మంజూరు.
ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ అభివృద్ధి కొరకు పలు కాలనీలలో వర్షపు నీటి పైప్ లైన్ మరియు సిసి రోడ్ల నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయించడం జరిగిందని. త్వరలోనే పనులు ప్రారంభమయ్యే విధంగా చర్యలు చేపడతామని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రావు, బి ఎన్ రెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, పంచాయతీరాజ్ టీచర్స్ కాలనీ ఫేస్ 1అధ్యక్షులు తూము భూపాల్ రెడ్డి,దేవి పోచమ్మ ఆలయ చైర్మన్ ప్రదీప్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి సంతాపురం ప్రభాకర్ రెడ్డి, ధనరాజ్,ఉపాధ్యక్షులు రాములు, నవీన్ కుమార్, శ్రీనివాస్,శ్రీనివాస్ గౌడ్,ప్రభాకర్, అజయ్,కాశిరెడ్డి, హరి గోపాల్, రామచంద్ర మూర్తి, సూర్యనారాయణ, లక్ష్మారెడ్డి, మణిపాల్ రెడ్డి, అమర్నాథ్, పెంటారెడ్డి, సత్తిరెడ్డి,బి. యాదగిరి జె. కర్ణాకర్ బి. రాజిరెడ్డి.వి.వీరేష్ గౌడ్.ఏ.ప్రభాకర్ రెడ్డి.తూము బుచ్చిరెడ్డి. మల్లారెడ్డి.బి లోకేశ్వర్ రెడ్డి. విజేందర్ రెడ్డి.శశి భూషణ్ రెడ్డి పార్టీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్ రావు, ఉపాధ్యక్షులు పవన్ రెడ్డి, నాయకులు ప్రభాకర్ యాదవ్, తదితరులు ఉన్నారు.

# సీసీ కెమెరాలను ప్రారంభించిన ఏసిపి కృష్ణయ్య నాగోల్ సి ఐ నాగోల్ కార్పొరేటర్..




**ప్రజావినికిడి, (నాగోల్):**
నాగోల్ డివిజన్ పరిధిలోని మధురానగర్ కాలనీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ప్రజల భద్రత, శాంతిభద్రతలను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో కార్పొరేటర్ మరో కీలక అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కాలనీ లో సుమారు రూ.1 లక్ష 30 వేల వ్యయంతో ఏర్పాటు చేసిన నూతన సి.సి కెమెరాలను ఏ సి పి కృష్ణయ్య నాగోల్ సీఐ మక్బూల్ జానీ తో కలిసి ప్రారంభించిన నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ,
ఒక్క సి.సి కెమెరా వంద మంది పోలీసులతో సమానం. నేరాలను నియంత్రించడంలోఅసాంఘిక కార్యకలాపాలను అరికట్టడంలో సి.సి కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయి. ప్రజలు నిశ్చింతగా జీవించే వాతావరణం కల్పించడమే మా లక్ష్యం అని పేర్కొన్నారు.నాగోల్ డివిజన్‌లో భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఇస్తున్నామని, అవసరమైన ప్రతి కాలనీలో దశలవారీగా సి.సి కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.పోలీస్ శాఖతో సమన్వయంతో పనిచేస్తూ ప్రజల రక్షణకు అన్ని విధాలా సహకరిస్తామని స్పష్టం చేశారు.
సి.సి కెమెరాల ఏర్పాటు వల్ల నేరాలపై నిఘా మరింత పటిష్టమవుతుందని,ఏవైనా అనుమానాస్పద ఘటనలు జరిగినప్పుడు తక్షణ చర్యలు తీసుకునేందుకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రజలు పోలీసులకు సహకరించి సి.సి కెమెరాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని కోరారు.
అనంతరం కార్పొరేటర్ మధురానగర్ కాలనీ వాసులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, కాలనీ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన,ప్రజల భద్రత విషయంలో తన వంతు కృషి నిరంతరం కొనసాగుతుందని భరోసా ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రత్నాకర్ రావు,జనరల్ సెక్రెటరీ చక్రధర్, ఆర్గనైజర్ సెక్రెటరీ నరేష్ గౌడ్,జాయింట్ సెక్రటరీ జగదీష్ , వైస్ ప్రెసిడెంట్ ప్రదీప్ ,స్థానిక నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.కాలనీ వాసులు కార్పొరేటర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## యూరియ కోసం ఫెర్టిలైజర్ యాప్






**ప్రజావినికిడి,(వాజేడు):**చెరుకూరు గ్రామ పరిధిలో ఉన్న అగ్రోస్ దగ్గర రైతులకు ఫరిలైజర్(ఎరువులు) బుకింగ్ యెుప్ పై అవగాహన కార్యక్రమం జరిగింది రైతులకు వాజేడు ఎఓ వాజీద్,రైతులకు మొబైల్ లో యాప్ ఎలా డౌన్లోడ్ చెయ్యాలో చేపించి రైతు యొక్క యాప్ లో రిజిస్టర్ చేపించి యూరియా బస్తాల కోసం బుకింగ్ ఎలా చెయ్యాలో చూపించడం జరిగింది.ఈ కార్ర్యమంలో ఎఈఓ,హరీష్ (పేరూరు) రైతులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాన్ని అదుకున్న దోస్తు ఫౌండేషన్



**ప్రజావినికిడి,(వాజేడు):** అయ్యవారిపేట గ్రామంలో కుమ్మరి సరబాబు అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న స్థానిక యువకులు దోస్త్ పౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం నూనె ప్యాకెట్లు కూరగాయలు సరబాబు భార్య అయిన ఎల్లమ్మ కొడుకు అన్వేష్ కు అందించారు.
కుటుబ పెద్దను కోల్పోయి బాధపడుతున్న ఆ కుటుంబాన్ని ఓదార్చి ధైర్యం అందించారు. గ్రామంలో యువకులు చేస్తున్న కృషికి గ్రామ పెద్దలు అభినందించారు. సహాయం చేసిన వారిలో కావిరి ఈశ్వరి నరసింహారావు, దంపతులు గోగు నరసింహారావు, కుమ్మరి శ్రీనివాసు కుమ్మరి వెంకటయ్య, సల్లూరి నరేష్, కుమ్మరి రామ్ కుమార్ గోగు పూర్ణచంద్ర కుమ్మరి శ్రీకాంత్,కుమ్మరి శ్రీనాథ్ గ్రామ యువకులు పెద్దలు పాల్గొన్నారు.

# 14వ వార్డులో హోరెత్తిన ఎన్నికల ప్రచారం..
# బచ్చలి నరసింహకు బ్రహ్మరథం పట్టిన ప్రజలు!





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
మున్సిపల్ ఎన్నికల వేళ 14వ వార్డు రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. వార్డు అభ్యర్థి శ్రీ నరసింహ చేపట్టిన ఎన్నికల ప్రచారం ప్రజల నీరాజనాలతో హోరెత్తింది. "అణువణువు తెలుసు.. అభివృద్ధి చేసి చూపిస్తా" అనే నినాదంతో ఆయన వార్డులో దూసుకుపోతున్నారు.

### ప్రచారంలో ప్రత్యేక ఆకర్షణగా 'జబర్దస్త్ కొమురక్క'

నరసింహకు మద్దతుగా ప్రముఖ హాస్య నటి జబర్దస్త్ కొమురక్క ప్రచారంలో పాల్గొనడంతో 14వ వార్డు వీధులు మారుమోగిపోయాయి. ఆమె తనదైన శైలిలో ప్రజలను పలకరిస్తూ, బచ్చలి నరసింహను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కొమురక్క రాకతో ప్రచార పర్వం పండుగ వాతావరణాన్ని తలపించింది.

### కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు నమ్మొద్దు : అంజయ్య యాదవ్

ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చే తప్పుడు హామీలను నమ్మి మోసపోవద్దని ప్రజలను హెచ్చరించారు. బచ్చలి నరసింహ వంటి ప్రజా సేవకుడిని గెలిపించుకుంటేనే వార్డు మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.
హ్యాట్రిక్ విజయం దిశగా నరసింహ..
ప్రచారం సందర్భంగా బచ్చలి నరసింహ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు:"నాకు తెలిసింది కేవలం ప్రజాసేవ మాత్రమే. వార్డు సమస్యలపై నాకు పూర్తి అవగాహన ఉంది. ప్రజల ఆశీస్సులతో ఈసారి హ్యాట్రిక్ విజయంట(ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రత్యర్థి అభ్యర్థికి డిపాజిట్ కూడా దక్కని రీతిలో తన విజయం ఉండబోతుందని ఆయన జోస్యం చెప్పారు. వార్డులోని ప్రతి గల్లీలో నరసింహకు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలుకుతుండటం చూస్తుంటే, ఆయన విజయం నల్లేరు మీద నడకేనని స్థానికులు చర్చించుకుంటున్నారు. రాకతో ప్ర చార పర్వం పండుగ వాతావరణాన్ని తలపించింది.

### హ్యాట్రిక్ విజయం దిశగా నరసింహ..

ప్రచారం సందర్భంగా బచ్చలి నరసింహ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారుయూ. తెలిసింది కేవలం ప్రజాసేవ మాత్రమే. వార్డు సమస్యలపై నాకు పూర్తి అవగాహన ఉంది. ప్రజల ఆశీస్సులతో ఈసారి హ్యాట్రిక్ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రత్యర్థి అభ్యర్థికి డిపాజిట్ కూడా దక్కని రీతిలో తన విజయం ఉండబోతుందని ఆయన జోస్యం చెప్పారు. వార్డులోని ప్రతి గల్లీలో నరసింహకు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలుకుతుండటం చూస్తుంటే, ఆయన విజయం నల్లేరు మీద నడకేనని స్థానికులు చర్చించుకుంటున్నారు.

## రెయిన్ వాటర్ ట్రంక్ లైన్ సీ.సీ.రోడ్డు ప్రారంభోత్సవం



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**సోమవారం రోజు మాన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని వెస్ట్ ఆగమయ్య నగర్ కాలనీ లో రెయిన్ వాటర్ ట్రంక్ లైన్ సీ.సీ.రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి ప్రారంభోత్సవం చేయడం జరిగింది.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, చిన్నపాటి వర్షానికి మీద కాలనీల నుంచి వచ్చే వర్షపునీరు వల్ల మీ యొక్క కాలనీలు జలమయం కావడం జరిగేది అని గుర్తు చేశారు.ప్రస్తుతం ఎలాంటి సమస్యలు లేవని అన్నారు.నియోజకవర్గ పరిధిలోని ముంపు ప్రాంతాలు గుర్తించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయడం జరుగుతుందని అన్నారు.నియోజకవర్గ అభివృద్ధి కోసం తన వంతు సహాయసహకారాలు ఎల్లప్పుడూ, ఉంటాయని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి,మాజీ అధ్యక్షులు జగదీష్ యాదవ్,టంగుటూరి నాగరాజు,యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి,కన్నా,కాలనీ గౌరవ అధ్యక్షులు బాలరాజ్ గౌడ్,ఆంజనేయులు,అధ్యక్షుడు యాదయ్య,సెక్రటరీ వసుధ,కోశాధికారి సుజాత,జనార్దన్ రెడ్డి,బోసు వెంకటయ్య చారి,గోవర్ధన్,ఉమేష్ కుమార్,రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సీ.సీ.రోడ్లు,డ్రైనేజీ,పార్కు ప్రారంభోత్సవం



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**హయత్ నగర్ డివిజన్ పరిధిలోని మిదాని కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నందు నూతన సీ.సీ.రోడ్లు,డ్రైనేజీ,పార్కు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి .ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి గారు మాట్లాడుతూ, ఇప్పటికే నియోజకవర్గ పరిధిలో ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరిగిందని అన్నారు.ఇంకా కొన్ని,కొన్ని సమస్యలు ఉన్నాయని వాటిని కూడా ప్రణాళికబద్ధంగా పరిష్కారం చేయడం జరుగుతుందని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో సీనియర్ భారస నాయకులు కోసనం వెంకట్ రెడ్డి,కాలనీ ఉపాదక్షులు కృష్ణ,సెక్రటరీ ముస్తాఫా,కోశాధికారి రమేష్ రెడ్డి,సుధీర్ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,అంజయ్య గౌడ్,జంగారెడ్డి,తిరుమల రెడ్డి,గోపాల్ రెడ్డి,నర్సింహా,సత్యనారాయణ,రాజశేఖర్ రెడ్డి,డిఫెన్స్ కాలనీ అధ్యక్షులు సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యువకులు క్రీడలలో ప్రావీణ్యం సాధించేందుకు కృషి చేస్తాం

**: సీనియర్ నాయకులు శివకుమార్ నాయక్ , అజయ్ యాదవ్**



**ప్రజావినికిడి , ఘట్ కేసర్**క్రీడలు మానసిక ఉల్లాసానికి కృషి చేస్తాయనీ , యువకులు క్రీడలలో ప్రావీణ్యం పెంపొందించేందుకు తమవంతు కృషి చేస్తున్నామని ఎంఎస్ రియల్ ఎస్టేట్ & కన్స్ట్రక్షన్ సంస్థ ప్రతినిధులు శివకుమార్ నాయక్ ,అజయ్ యాదవ్ లు తెలిపారు . మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్ కేసర్ సర్కిల్ పోచారం డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహ కల్ప కాలనీలో యువజన నాయకులను కలిసి వారికి తమ సొంత ఖర్చులతో క్రీడా సామాగ్రిని శివకుమార్ నాయక్ ,అజయ్ యాదవ్ లు అందజేశారు . యువ నాయకులు లక్కాకుల మహేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భవాని యూత్ ప్రెసిడెంట్ వీర భార్గవ్ , అఫ్జల్ , నవీన్ ,శ్రీసాయి , మహేష్ ,ప్రవీణ్ , రాహుల్ తదితరులు పాల్గొన్నారు .

## .ప్రజలను మోసం చేస్తున్న సీఎం



**ప్రజా వినికిడి, (మంచిర్యాల) :**
సీఎం రేవంత్ రెడ్డి హామీలతో ప్రజలను మోసం చేస్తున్నారని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు హేమ సుదర్శన్ జిల్లోజు ఆరోపించారు. మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా మంచిర్యాలలో ఆమ్ ఆద్మీ పార్టీ ప్రచార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించింది. గ్రామ ప్రజలతో కలిసి ఇంటింటా ప్రచారం చేసి ఆమ్ ఆద్మీ పార్టీ గురించి విన్నవించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటివరకు సీఎం అయి రెండేళ్లు గడుస్తున్నా కూడా పెంచిన పింఛన్లను, షాది ముబారక్, తులం బంగారం, చదువుకున్న విద్యార్థులకు లాప్టాప్, స్కూటీ ఇస్తానని చెప్పి ఎక్కడ పోయిందని నిలదీశారు. ప్రభుత్వం ఇచ్చే దొంగ మాటలకు ప్రజలు మోసపోవద్దని పిలుపునిచ్చారు. ఆమ్ ఆద్మీ పార్టీ నుండి బలపరచిన వ్యక్తిని గెలిపించాలని గ్రామస్తులను కోరారు.

## రేవంత్ రెడ్డి జైలుకెళ్లడం ఖాయం

**అందుకే ఓటుకునోటు ఫైలళ్లు దగ్ధం**

**బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపణ**



మెదక్,,**ఫిబ్రవరి 9 ప్రజావినికిడి,** ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్ రెడ్డి జైలుకు వెళ్లడం ఖాయమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి నిప్పులు చెరిగారు. సోమవారం మెదక్‌లో హరీశ్ రావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్ రెడ్డి జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. అందుకే ఫోరెన్సిక్ ల్యాబ్‌ను దగ్ధం చేశారని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లోనే ఈ ప్రమాదం జరిగిందని ఆరోపించారు. ఈ కేసులో జైలుకు వెళ్లకుండా ఉండేందుకే సాక్ష్యాలను మాయం చేశారంటూ తెలంగాణ సీఎంపై ఆయన మండిపడ్డారు. ఈ ఫోరెన్సిక్ ల్యాబొరేటరిలో జరిగిన ఈ ప్రమాదం ప్రమాదవశాత్తు జరిగింది కాదన్నారు. ఇది సీఎం రేవంత్ డైరెక్షన్‌లో జరిగిందంటూ ఆయన బల్లగుద్ది చెప్పారు. ఈ ప్రమాదం వెనుక సీఎం రేవంత్ రెడ్డి హస్తం ఉందన్నారు. ఓటుకు నోటు కేసులో దొరికిపోయిన దొంగ అంటూ రేవంత్‌ని వ్యాఖ్యానించారు. జైలుకు పోయే సమయం ఆసన్నమైందని.. అందుకే సాక్ష్యాలు మాయం చేసేందుకు హైద్రాబాద్‌లోని ఫోరెన్సిక్ ల్యాబ్‌ను దగ్ధం చేశారంటూ రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. పోలీసుల సహకారంతోనే సీఎం ఈ కుట్రపన్నారని పేర్కొన్నారు. సీఎం రేవంత్ డైరెక్షన్‌లోనే పోలీసులు చేసిన దహనఖాండ ఇది అని అభివర్ణించారు. రెండున్నరేళ్ల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది గుండు సున్నా అని రేవంత్ పాలనపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

# అంబర్‌పేట్ వాటర్ బోర్డ్ ఫిల్టరేషన్ ప్లాంట్ అధికారుల నిర్లక్ష్యంపై

## మండిపడుతున్న రైతులు, భూ యజమానులు





**ప్రజా వినికిడి, (అంబర్ పేట్) :**
హైదరాబాద్ అంబర్‌పేట్‌లోని వాటర్ బోర్డ్ ఫిల్టరేషన్ ప్లాంట్ అధికారుల నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా స్థానిక రైతులు, భూ యజమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత సంవత్సరం తమ అనుమతి లేకుండానే పంట పొలాల మీదుగా పైప్‌లైన్‌లు వేసి తమకు తీవ్ర నష్టం కలిగించారని వారు ఆరోపించారు. ఈ అంశంపై ఇప్పటికే హైకోర్టులో కేసు కూడా నమోదు చేసినట్లు తెలిపారు.వాటర్ బోర్డ్ వర్క్స్ కాంపౌండ్ వాల్ సమీపంలోని పంట పొలాల్లోకి యథేచ్ఛగా నీటిని వదిలేయడంతో పొలాలు పూర్తిగా నీట మునిగి పంటలు నాశనం అవుతున్నాయని రైతులు వాపోయారు. అంతేకాదు, పశుగ్రాసం కోసం పొలాలకు వచ్చే రైతుల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయని తెలిపారు.అధికారుల నిర్లక్ష్యం వల్ల తమ జీవనాధారం అయిన వ్యవసాయంపై తీవ్ర ప్రభావం పడుతోందని, పంటలు కోతకు గురయ్యే పరిస్థితి నెలకొందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పంట పొలాల మీదుగా వేసిన పైప్‌లైన్‌ను తొలగించి, జరిగిన నష్టానికి తగిన పరిహారం చెల్లించాలని వాటర్ బోర్డ్ అధికారులను డిమాండ్ చేశారు.తక్షణమే సమస్యకు అధికారులు శాశ్వత పరిష్కారం చూపించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని రైతులు హెచ్చరించారు.

# మళ్లీ కెసిఆర్ పాలన కోరుకుంటున్న ప్రజలు

**9వ వార్డు విస్తృత ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**

**చేగురి వేణుగోపాల్ కు మీ ఆశీర్వాదం అవసరం... ఓటుతో దీవించండి**



**ప్రజావినికిడి,(షాద్‌నగర్),**మున్సిపాలిటీలో మళ్లీ టిఆర్ఎస్ (బిఆర్ఎస్) ప్రభుత్వమే పీఠం దక్కించుకుంటుందని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 9వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఆయనకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎక్కడ చూసినా ప్రజలు మళ్లీ కెసిఆర్ నాయకత్వమే కావాలంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి నిలిచిపోయిందని, ప్రజలు నిత్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడ్డాయని గుర్తుచేశారు.కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సమస్యలు, పారిశుధ్య లోపాలు పెరిగిపోయాయని ప్రజలే తమ వద్దకు వచ్చి చెబుతున్నారని తెలిపారు. ప్రతి గడపకు వెళ్లినప్పుడు సమస్యలే వినిపిస్తున్నాయని, వాటి పరిష్కారం టిఆర్ఎస్ పాలనలోనే సాధ్యమని చెప్పారు.బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన 9వ వార్డు అభ్యర్థి చేగురి వేణుగోపాల్‌ను భారీ మెజార్టీతో గెలిపించి అభివృద్ధికి దారి చూపాలని ఓటర్లను అంజయ్య యాదవ్ విజ్ఞప్తి చేశారు. ఓటు మీ హక్కు మాత్రమే కాదు, మీ భవిష్యత్తు కోసం తీసుకునే నిర్ణయం. అభివృద్ధి, సంక్షేమం కోసం కార్ గుర్తుకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు.ప్రచారంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.నినాదాలతో 9వ వార్డులో టిఆర్ఎస్ జోరు కనిపించింది.



# పదేళ్లలో చేయని అభివృద్ధి ఇప్పుడెలా చేస్తారు

**మున్సిపల్ ఎన్నికల్లో ప్రజా మద్దతు మాకే -మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ధీమా**



ఖమ్మం,**ఫిబ్రవరి 9 ప్రజావినికిడి,**
రాష్ట్రంలో పదేండ్లు అధికారంలో ఉండి ఏమీ చేయలేనోళ్లు.. ఇప్పుడెట్ల అభివృద్ధి చేస్తారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రశ్నించారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు, అధికారంలో ఉన్నప్పుడు దొర పోకడ తప్ప పేదోల కష్టాలు తెలుసుకోలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. రెండేళ్లలో ప్రజాప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని అన్నారు. పంచాయితీల్లో మద్దుత తెలిపనట్లే మున్సిపల్ ఎన్నికల్లోనూ ప్రాజమద్దతు తమకు ఉందన్నారు. చివరి రోజు ఆయన సుగిగాలి పర్యటనలతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో కేసీఆర్ వరి వేస్తే ఉరేనని చెప్పారని.. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సన్నబియ్యం పండించే రైతులకు మద్దతు ధరతో పాటు బోనస్ డబ్బులు కూడా చెల్లిస్తున్నామన్నారు. 'ప్రస్తుతం ఉన్నది దొరల పాలన కాదు.. బడుగు, బలహీన వర్గాలు, మైనార్టీల సంక్షేమ ప్రభుత్వం' అన్నారు. బీజేపీ అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలోనూ సన్నబియ్యం పంపిణీ చేయడం లేదన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఒక్క డబుల్ బెడ్‌రూం ఇల్లు కూడా ఇవ్వకుండా కమీషన్ల కోసం రూ. లక్ష కోట్లతో కాళేశ్వరం కట్టారని విమర్శించారు. మొదట విడతగా రాష్ట్రంలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని, ఏప్రిల్‌లో రెండో విడతతో పాటు మరో మూడు విడతల్లో ఇండ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. గత సర్కార్ మూతపడ్డ కోళ్లఫామ్స్, రైస్‌మిల్లుల్లో హాస్టళ్లు ఏర్పాటు చేస్తే.. తమ ప్రభుత్వం మాత్రం రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లను నిర్మిస్తోందన్నారు.

-------------

# పార్కింగ్ స్థలాన్ని కాపాడిన హైడ్రా

**కబ్జాకు గురైన 1600 గజాలు స్వాధీనం**



హైదరాబాద్,,**ఫిబ్రవరి 9 ప్రజావినికిడి,**
హైదరాబాద్ శివార్లలోని నార్సింగి ప్రాంతంలో ప్రభుత్వ భూముల ఆక్రమణదారులపై హైడ్రా అధికారులు మరోసారి ఉక్కుపాదం మోపారు. ఒక ప్రజాప్రతినిధి అండతో కబ్జాకు గురైన అత్యంత విలువైన పార్క్ స్థలాన్ని అధికారులు విజయవంతంగా తిరిగి స్వాధీనం చేసుకున్నారు. ప్రజల సౌకర్యార్థం కేటాయించిన స్థలాలను అక్రమంగా ఆక్రమిస్తే ఊరుకునేది లేదని ఈ చర్య ద్వారా అధికారులు స్పష్టమైన హెచ్చరికలు పంపారు. నార్సింగిలోని అరుణోదయ హౌసింగ్ సొసైటీలో సుమారు 1,600 గజాల విస్తీర్ణం కలిగిన పార్క్ స్థలాన్ని ఒక ప్రజాప్రతినిధి అక్రమంగా తన ఆధీనంలోకి తీసుకున్నారు. ఆ స్థలం విలువ బహిరంగ మార్కెట్‌లో కోట్ల రూపాయలు ఉంటుందని అంచనా. ఆక్రమణదారులు ఆ స్థలం చుట్టూ భారీ ప్రహరీ గోడను నిర్మించి, దానిని తమ వ్యక్తిగత ఆస్తిగా మార్చుకునే ప్రయత్నం చేశారు.ఈ కబ్జాపై స్థానిక నివాసితులు ఫిర్యాదు చేయడంతో హైడ్రా అధికారులు తక్షణమే స్పందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న అధికారులు, అక్రమంగా నిర్మించిన ప్రహరీ గోడను జెసిబిలతో కూల్చివేసి ఆక్రమణలను తొలగించారు. అనంతరం ఆ 1,600 గజాల స్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, దానిని తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకున్నారు. ఈ అక్రమాలకు పాల్పడిన కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు కూడా అధికారులు సిద్ధమవుతున్నారు. కోట్ల రూపాయల విలువైన పార్క్ స్థలం కబ్జాకు గురవుతున్నా, స్థానిక మున్సిపల్ అధికారులు నోరు మెదపకపోవడంపై అరుణోదయ హౌసింగ్ సొసైటీ సభ్యులు , స్థానికులు తీవ్ర విమర్శలు గుప్పించారు. అధికారుల అండదండలు లేనిదే ఇంత పెద్ద మొత్తంలో స్థలం కబ్జాకు గురికాదని వారు ఆరోపించారు. ఏది ఏమైనప్పటికీ, హైడ్రా జోక్యంతో తమ పార్క్ స్థలం తిరిగి తమకు దక్కడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# తిరుమలలో సొంత డెయిరీపై ఆలోచించాలి !

**,ఫిబ్రవరి 9 ప్రజావినికిడి,**




తిరుమల పవిత్రతను కాపాడేందుకు తీసుకునే చర్యలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెడితే బాగుంటుంది. ఎందుకంటే దాదపు ఏడాదిన్నరగా తిరుమల లడ్డూ కల్తీ చుట్టూనే రాజకీయాలు నడుస్తున్నాయి. ఈ విషయంలో సిట్ దర్యాప్తు సాగుతోంది. ప్రత్యేక విచారణలు చేపట్టారు. మరో ఏకసభ్య కమిటీ వేస్తున్నట్లు సిఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఇక తిరుమల పవిత్రత దెబ్బతినకుండా, రాజకీయాలకు తావు లేకుండా కఠిన చర్యలకు అసవరమైన నిర్ణయాలు తీసుకోవడంలో దృష్టి పెడితే మంచిది. తిరుమలలో తీసుకునే నిర్ణయాలను ఇప్పుడు ఎవ్వరూ ప్రశ్నించరు. భక్తులకు వసతి పెంచడం, సౌకర్యాలు పెంచడం, శీఘ్రగతిన దర్శనాలు కల్పించడంలో ప్రధాన నిర్ణయాలు జరగాలి. తిరుమలలో సామాన్యులకు సత్వర దర్శనం అన్నది కలగా మారింది. విఐపిల తాకిడి పెరుగుతోంది. స్వామిని దర్శించుకున్న వారే ఇంకా దర్శించుకుంటున్నారు. అలాగే తిరుమలలో ప్లాస్టిక్ నిషేధం జరగాల్సి ఉంది. లడ్డూలను తాటాకు బుట్టల్లో సరఫరా చేస్తామని గతంలో ప్రకటించినా అమల్లోకి రాలేదు. మంచినీటి సమస్యలు రాకుండా చూడాలి. తిరుమలలో సొంత డెయిరీ ఏర్పాటుపై ఆలోచన చేయడం లేదు. ఇకపోతే తెలంగాణ నేతల సిఫార్సులపై విక్ష ఇంకా కొనసాగుతోంది. ఈ విక్ష తొలగిపోవాలి. తెలంగాణ నేతలను చిన్నచూపు చూడడం ద్వారా ప్రభుత్వం ఈ ప్రాంతా ప్రజలను అవమానపరుస్తోంది. తిరుమల కొండల్లో పచ్చదనం పెంచాల్సి ఉంది. అడువుల్లో సామాజిక వనాలు పెరగాలి. ఇవన్నీ వదిలేసి ఇంకా కల్తీ నెయ్యి వ్యవహారంతో టిడిపి కూటమి ఒకవైపు, వైకాపా నేతలు మరో వైపు అన్నట్లుగా విమర్శలు, ప్రతివిమర్శలు చేయడం సరికాదు. గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో సాగుతున్న రాజకీయ ఘటనలు దిగజారుతున్న రాజకీయ విలువలకు పరాకాష్టగా మారాయి. తిరుపతి లడ్డూ కల్తీపై సుప్రీంకోర్టు జోక్యంతో సిబిఐ ఏర్పాటు చేసిన సిట్ నివేదిక బహిరంగ పరచకుండానే అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీలు తమ స్వంత వ్యాఖ్యానాలతో రాజకీయంగా లబ్ది పొందే చర్యలకు దిగారు. లడ్డూ ప్రసాదంలో కొవ్వు అంటూ అధికార కూటమి చేసిన ప్రచారానికి ప్రాయశ్చితంగా యజ్ఞాలు, యాగాలు, పూజలకు వైసిపి నాయకులు తెరతీసారు. దీనికి పోటీగా లడ్డు కల్తీ చేసిన వైసిపి నేతలంటూ అనేక జిల్లాల్లో పేరు, ఊరు లేని బ్యానర్లు వెలిశాయి. పరస్పర విమర్శలతో మొదలై, హద్దులు దాటిన వ్యక్తిగత విమర్శలకు చేరి, దాడులకు, గృహ దహనాల వరకు ఆ వివాదం విస్తరించింది. తిరుపతి లడ్డు కోట్ల మంది ప్రజల విశ్వాసంతో ముడిపడిన సున్నితమైన అంశం. తమ విశ్వాసానికి తగ్గట్టుగా ప్రసాదం పవిత్రంగా వుండాలని కోరుకుంటారు. అలాంటి లడ్డూలో ఆవు కొవ్వు, ఇతర జంతువుల కొవ్వుల లాంటివి కలిశాయని ముఖ్యమంత్రి చెప్పడంతో తక్షణం నిజానిజాలు తేల్చి దోషులకు శిక్ష వేసివుంటే ఇంత రచ్చ జరిగి ఉండేది కాదు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హిందూ మతానికి అపచారం జరిగిందంటూ కనకదుర్గమ్మ గుడి మెట్లు కడిగారు. ఇలా కాకుండా నిజాలు నిగ్గుతేల్చి దోషులను కోర్టు ముందు నిలబెట్టి ఉంటే బాగుండేది. అన్నింటికి మించి తిరుమల శ్రీవారు కోట్లకు పడగలెత్తారు. ఆయనకు వందలాది గోవులు కూడా ఉన్నాయి. నిజానికి చిత్తశుద్ది ఉంటే గోశాలలను విస్తరించి, సొంత డెయిరీ ఏర్పాటు చేసివుంటే పేచీ వచ్చేది కాదు. గోశాలలను పెంచి, డెయిరీ ఏర్పాటు చేస్తే నిరుద్యోగ సమస్యా కొంత తీరుతుంది. నెయ్యి కల్తీ సమస్య ఉత్పన్నం కాదు. కల్తీ తీవ్రమైన ఆరోపణ కాబట్టి సంబంధిత అధికార సంస్థల ద్వారా నేరాన్ని నిరూపించి నిందితులకు శిక్షపడేలా చేయడం ప్రభుత్వ బాధ్యత. అందుకోసం నియమించిన సిట్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవాలి. నివేదికలో ఏముందో ప్రకటించకుండానే మరో కమిటీ వేయడంలో అర్థం లేదు. నిజానికి కల్తీ నెయ్యి వ్యవహారం తిరుమల ప్రతిష్టను దెబ్బ తీసేందుకు జరిగిన కుట్ర అనడంలో సందేహం లేదు. హిందూ మతంపై దాడి అని అనడంలోనూ సందేహం లేదు. గతంలో జరిగిన రామతీర్థం, అంతర్వేది, దుర్గ గుడి విగ్రహాల విధ్వంసం, రథాలు కాలిపోవడం లాంటి విషయాలను ప్రస్తావించి ఇదంతా హిందూ మతాన్ని దెబ్బతీసి నిర్వీర్యం చేసేందుకు జరుగుతున్న కుట్ర అని పవన్ కళ్యాణ్ ఇప్పటికే ఆరోపించారు. అధికార, ప్రతిపక్ష పార్టీల చర్యలు అంతిమంగా తమ రాజకీయ పబ్బం గడుపుకునేలా తయారయ్యాయి. ఈ సమస్యలనే ఇక ఇంతటితో ముగించాలి. తిరుమల శ్రీవారికి అవసరమైన ఆవునెయ్యిని

పొందేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలి. తిరుమలలో డెయిరీ ఏర్పాటు చేస్తే మరీమంచిది. శాశ్వతంగా సమస్యకు పరిష్కారం దక్కగలదు. వేలకోట్లు వృధా చేసే బదులు శ్రీవారికి అవసరమైన నెయ్యి, పాలు, వెన్న, మీగడలను పొందేందుకు ఇదే సరైన సమయం. డబ్బులకు కొదవ లేదు. గోవులకు కొదవ లేదు. చంద్రబాబు హెరిటేజ్ నడిపిన అనుభవంతో తిరులమ శ్రీవారి కోసం ఓ మంచి డెయినీ ఏర్పాటు చేస్తే మంచిది. సుగంధ ద్రవ్యాలను కూడా కొండపై పండించే అవకాశలను పరిశీలించాలి. పూదోటలను విస్తరించాలి. ఆ దిశగా కూటమి నేతలు ఆలోచనలు చేయాలి. సమర్థులైన అధికారులు, బోర్డు ఛైర్మన్, సభ్యులు, ఉన్నప్పుడే ఇది సాధ్యం అవుతుంది. రాజకీయ తాబేదార్లకు బోర్డును అప్పగించినంతకాలం ఇది ఇది సాధ్యం కాదు. ఇకపోతే తిరుమల కల్తీ వ్యవహారాన్ని కోర్టుల తుది తీర్పుకు వదిలేయాలి. అప్పటి వరకు రాజకీయ విమర్శలకు దిగకపోవడం మంచిది.

# పీఎఫ్ డబ్బులు ఇక యూపీఐతోనే..

**యూపీఐ ద్వారా పీఎఫ్ డబ్బులు విత్‌డ్రా చేసుకునేందుకు కొత్త మొబైల్ యాప్**

**ఈ ఏడాది ఏప్రిల్ నాటికి ఈ సేవలను అందుబాటులోకి తేనున్న ఈపీఎఫ్ఓ**

**కొత్త విధానంలో మూడు రోజుల్లోనే క్లెయిమ్‌ల పరిష్కారం, ఖాతాలోకి నగదు జమ**

**ఒక్కో లావాదేవీకి గరిష్ఠంగా రూ.25,000 విత్‌డ్రా చేసుకునే అవకాశం**

**ప్రస్తుతం 100 డమ్మీ ఖాతాలతో ట్రయల్ రన్స్ నిర్వహిస్తున్న కార్మిక శాఖ**




**,ఫిబ్రవరి 9 ప్రజావినికిడి,**

ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్ఓ) తన సేవలను మరింత వేగవంతం, సులభతరం చేసే దిశగా ఒక విప్లవాత్మక అడుగు వేస్తోంది. దేశవ్యాప్తంగా ఉన్న సుమారు 8 కోట్ల మంది పీఎఫ్ ఖాతాదారులకు ప్రయోజనం చేకూర్చేలా సరికొత్త మొబైల్ అప్లికేషన్‌ను తీసుకురానుంది. ఈ ఏడాది ఏప్రిల్ నాటికి అందుబాటులోకి రానున్న ఈ యాప్ ద్వారా, సభ్యులు తమ పీఎఫ్ ఖాతాలోని అర్హతగల మొత్తాన్ని యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ద్వారా తక్షణమే విత్‌డ్రా చేసుకునే సౌకర్యం కలగనుంది."ఈపీఎఫ్ఓ 3.0" అప్‌గ్రేడ్‌లో భాగంగా ఈ కొత్త డిజిటల్ వ్యవస్థను ప్రవేశపెడుతున్నారు. ప్రస్తుతం పీఎఫ్ డబ్బుల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే, ప్రక్రియ పూర్తి కావడానికి కొన్ని రోజులు పడుతోంది. కాగా, కొత్త ఆటో-సెటిల్‌మెంట్ విధానంలో ఎలాంటి మానవ ప్రమేయం లేకుండా మూడు రోజుల్లోనే క్లెయిమ్‌లు పరిష్కారమై, డబ్బు నేరుగా బ్యాంకు ఖాతాలో జమ అవుతుంది. ఇప్పటికే ఈపీఎఫ్ఓ ఆటో-సెటిల్‌మెంట్ పరిమితిని రూ.1 లక్ష నుంచి రూ.5 లక్షలకు పెంచింది. ఏటా 5 కోట్లకు పైగా క్లెయిమ్‌లను పరిష్కరించే ఈపీఎఫ్ఓపై భారాన్ని తగ్గించి, బ్యాంకుల తరహాలో వేగవంతమైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.

**కొత్త యాప్ ఫీచర్లు ఇవే..**

ఈ కొత్త యూపీఐ విత్‌డ్రా వ్యవస్థలో పలు కీలక ఫీచర్లు ఉండనున్నాయి. సభ్యులు తమ యూపీఐ పిన్ ఉపయోగించి, అర్హత ఉన్న నిధులను దాదాపు తక్షణమే తమ బ్యాంక్ ఖాతాకు బదిలీ చేసుకోవచ్చు. వివాహం, విద్య, వైద్యం, గృహ నిర్మాణం వంటి అత్యవసరాలకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. ప్రాథమికంగా ఒక్కో లావాదేవీకి గరిష్ఠంగా రూ.25,000 వరకు విత్‌డ్రా చేసుకునే పరిమితిని ప్రతిపాదించారు. యాప్‌లో విత్‌డ్రాకు అందుబాటులో ఉన్న "అర్హతగల బ్యాలెన్స్" స్పష్టంగా కనిపిస్తుంది. అయితే, పదవీ విరమణ భద్రత కోసం మొత్తం బ్యాలెన్స్‌లో కనీసం 25 శాతం లాక్ చేసి ఉంచుతారు.ప్రస్తుతం కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ 100 డమ్మీ ఖాతాలతో ఈ యాప్‌పై ట్రయల్ రన్స్ నిర్వహిస్తోంది. ఏవైనా సాంకేతిక సమస్యలుంటే గుర్తించి, పరిష్కరించిన తర్వాతే దీన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ కొత్త యాప్ యూపీఐ విత్‌డ్రాయల్స్‌కు ప్రధాన వేదికగా మారినప్పటికీ, ఈపీఎఫ్ఓ యూనిఫైడ్ మెంబర్ పోర్టల్, ఉమాంగ్ (UMANG) యాప్ వంటి పాత ప్లాట్‌ఫామ్‌లు ఇతర సేవల కోసం యథావిధిగా పనిచేస్తాయని అధికారులు తెలిపారు.

# రాష్ట్ర ప్రాజెక్టులపై దృష్టి పెట్టండి

**కేంద్ర నిధులపై ఒత్తిడి పెంచాలి**

**బలవంతపు భూ సేకరణలు సరికాదు**

**సిపిఎం నేతల డిమాండ్**

**విజయవాడ,,ఫిబ్రవరి 9 ప్రజావినికిడి,**




రాష్ట్రంలో కీలకమైన పోలవరం, రాజధాని నిర్మాణం, విశాఖ ఉక్కు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి అవసరమైన నిధులను కేంద్రం నుండి ఎంత వరకు సాధించారో చెప్పాలని సిపిఎం నేతలు డిమాండ్ చేస్తున్నారు. కొత్త నిధుల మాట పక్కనబెట్టి రాష్ట్రానికి హక్కుగా రావలసిన నిధులే రావడంలేదని ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయని అంటున్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి కేంద్రం నుండి పన్నుల వాటా రూపంలో రూ. 40,807.28 కోట్లు రావలసి వుండగా, డిసెంబరు వరకు వచ్చింది రూ. 28,846.67 కోట్లు అని, ఇందులో రావలసిన నిధుల్లో 30 శాతం రాలేదని ఆ ఆర్టీ నేతల వి. రాంభూపాల్ అభిప్రాయపడ్డారు. అలాగే గ్రాంట్ల రూపంలో రావలసిన రూ. 32,284.40 కోట్లలో కేవలం రూ. 8,771.67 కోట్లు అంటే 27.17 శాతం మాత్రమే వచ్చాయన్నారు. కేంద్రం నుండి రావలసిన నిధులు పూర్తిగా రాకపోవడం, రాష్ట్ర పారిశ్రామిక, వ్యవసాయ, సేవారంగాల్లో ఆశించిన అభివృద్ధి సాధించలేకపోవడంతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి రోజురోజుకు అప్పుల్లో కూరుకుపోతోంది. 2025-26 సంవత్సరానికి రూ. 33,185.97 కోట్ల లోటు వుంటుందని బడ్జెట్‌లో అంచనా వేయగా, 2025 డిసెంబర్ నాటికే రూ. 60,480.55 కోట్ల లోటుకు చేరింది. ఈ సంవత్సరం మూడున్నర లక్షల కోట్లతో బడ్జెట్ ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేస్తోంది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేయడంతో రాష్ట్రానికి సుమారు నాలుగున్నర వేల కోట్లు తగ్గిపోతాయి. ఈ సంవత్సరం కేంద్ర బడ్జెట్ రాష్ట్రాలకు ఇస్తున్న గ్రాంట్లను రద్దు చేసింది. దీనివల్ల రాష్ట్రానికి మరో రూ. 15 వేల కోట్లు తగ్గిపోతాయని అంచనా ఉందన్నారు. అదనపు నిధులు రాబట్టలేకపోగా, వస్తున్న వాటికే కోతలు పెడుతున్న కేంద్ర

బిజెపిని నిలదీయకుండా ఏం చేస్తున్నారని అన్నారు. పారిశ్రామికవేత్తల కోసం కూటమి ప్రభుత్వం లక్షల ఎకరాల భూమిని కేటాయిస్తుంది. లక్షల కోట్ల పెట్టుబడులతో వేల పరిశ్రమలు కోట్ల ఉద్యోగాలు అంటూ పాలకులు ప్రచార హోరెత్తిస్తున్నారు. ఇదే తరహా ప్రచారాన్ని గత ప్రభుత్వం కూడా చేసింది. కంపెనీలకు అతి చౌకగా భూములు అప్పగించడానికి ప్రభుత్వం తహతహ లాడుతున్నది. తొంభై తొమ్మిది పైసలకే ఎకరం ఇవ్వడంపై మంత్రి లోకేష్‌ను విలేకరి ప్రశ్నిస్తే ఉచితంగా కూడా ఇస్తాం, తప్పేంటని గద్దించడం ఈ ప్రభుత్వ స్వభావాన్ని స్పష్టం చేసిందన్నారు. బలవంతపు భూ సేకరణను అనేక ప్రాంతాల్లో ప్రజలు ప్రతిఘటిస్తున్నారు. ప్రభుత్వం పోలీసుల ద్వారా అణచిపెట్టాలని చూస్తున్నది. ఉద్యమకారుల మీద పి.డి యాక్ట్‌ను కూడా ప్రయోగిస్తున్నది. ఇంత చేసినా పరిశ్రమలు వస్తాయో లేదో అనే సందిగ్ధం పాలకులను వెంటాడుతోందన్నారు. గతంలో చేసుకున్న ఒప్పందాల్లో పది శాతం కూడా అమలులోకి రాలేదు. ప్రజల కొనుగోలుశక్తి పెరగకుండా పెట్టుబడులు రావు, అలాంటి దిశగా ప్రభుత్వ విధానాలు అమలు చేయకుండా దానికి విరుద్ధంగా శాంతిభద్రతలకు విఘాతం చర్యలు అభివృద్ధికి ఎలా తోడ్పడుతుందన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం గడువులు మారుతున్నాయే తప్ప పూర్తి చేసే పరిస్థితి కనిపించడంలేదు. మొదట్లో పునరావాసం సమస్యను పెద్దగా పట్టించుకోని ప్రభుత్వాలు ప్రజాఉద్యమ ఒత్తిడి మేరకు కొన్ని చర్యలు చేపట్టాల్సి వచ్చింది. ఈ సంవత్సరం కేంద్ర బ్జడెట్‌లో కేటాయించిన నిధులను బట్టి మరో పది సంవత్సరాలు గడిచినా పోలవరం పూర్తి అయ్యే అవకాశం లేదు. కూటమి అధికారంలోకి వచ్చిన మొదట్లో బనకచర్ల ప్రాజెక్టు గురించి చాలా హడావుడి చేశారు. ఇప్పుడు దాని ప్రస్తావనే లేకుండా పోయింది. సుమారు వెయ్యి కోట్లు ఖర్చు చేసిన రాయలసీమ ఎత్తిపోతల పథకం కొనసాగుతుందో లేదో చెప్పలేని స్థితిలో ప్రభుత్వం ఉంది. వెలిగొండతో పాటు అనేక ప్రాజెక్టులు ఏళ్లు గడిచినా పూర్తి కావడంలేదు. వీటి కోసం ఉమ్మడిగా కేంద్రం మీద ఒత్తిడి తెచ్చి నిధులు సాధించడానికి కృషి చేయాల్సిన అవసరాన్ని గుర్తించాలని ఆయన అన్నారు.

# భారీ ఆన్‌లైన్ గేమింగ్ స్కామ్ గుట్టు రట్టు

**రూ. 5,000 కోట్ల దందాను పసిగట్టిన జిఎస్టీ ఇంటిలిజెన్స్**

హైదరాబాద్,,**ఫిబ్రవరి 9 ప్రజావినికిడి,**

హైదరాబాద్‌లో భారీ ఆన్‌లైన్ గేమింగ్ స్కామ్ గుట్టు రట్టు అయ్యింది. ఫినటెక్ ముసుగులో రూ. 5,000 కోట్ల దందాను డైరెక్టర్ జనరల్ ఆఫ్ జీఎస్టీ ఇంటెలిజెన్స్ పట్టుకుంది. ఆన్‌లైన్ గేమింగ్ పేరుతో డొల్ల కంపెనీలతో కోట్లాది రూపాయల మళ్లింపు చేస్తున్నట్లు డీజీజీఐ గుర్తించింది. 5 వేల కోట్ల రూపాయలు టాక్స్ ఎగ్గొట్టి దుబాయ్‌కి మళ్లించినట్లు తేలింది. టెక్నాలజీని వాడిన హైదరాబాద్ వాసులు బ్యాంకులకే టోకరా వేశారు. ఓటీపీ లేకుండానే 5 వేల కోట్లు నిధుల బదలాయింపు జరిపారు. దుబాయ్ కేంద్రంగా 'మాస్టర్ మైండ్' కొనసాగింది.. హైదరాబాద్‌లో తీగ లాగితే కదిలిన డొంక కదిలింది.నిబంధనలకు విరుద్ధంగా రియల్ మనీ గేమింగ్.. జీఎస్టీ ఎగ్గొట్టేందుకు ఎస్క్రో ఖాతాల వినియోగించినట్లు డీజీజీఐ తెలిపింది. ఓషియానిక్ వెబ్ సొల్యూషన్స్, వెబ్‌విన్ సొల్యూషన్స్ అనే నకిలీ కంపెనీల ద్వారా నిధుల మళ్లించారు. వెబ్‌సైట్ల ద్వారా అక్రమ దందా సాగింది. బ్యాంకింగ్ వ్యవహారాలను దుర్వినియోగం చేసి, ఆడిట్‌కు దొరక్కుండా జాగ్రత్తపడ్డారు కేటుగాళ్లు. 'విగోఫిన్' డైరెక్టర్లు ప్రభు కుమార్, రాజశేఖర్ రెడ్డిలపై అధికారుల నిఘా పెట్టారు. ప్రధాన నిందితుడు దుబాయ్ నుంచి ఈ నెట్‌వర్క్‌ను నడిపిస్తున్నట్లు గుర్తించారు.

# రాజకీయంగా దెబ్బతీసే కుట్ర

**మహిళతో సంబంధంపై ఆర్జెడి నేత తేజ్‌ప్రతాప్**

పాట్నా,,**ఫిబ్రవరి 9 ప్రజావినికిడి,**



అనుష్కా యాదవ్ అనే మహిళతో తాను రిలేషన్‌షిప్‌లో ఉన్నట్లు, ఇప్పుడు ఆమెతో తాను కుమార్తెను కన్నట్లు వస్తున్న వార్తల్లో ఏమాత్రం నిజం లేదని ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్పెద్ద కుమారుడు, ఆర్జేడీ బహిష్కృత నాయకుడు తేజ్ ప్రతాప్ యాదవ్ తెలిపారు. ఆర్జేడీ నేతలు తనపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. అనుష్కా యాదవ్ అనే మహిళతో తనకు సంబంధాలు ఉన్నట్లు వస్తున్న వార్తలపై తేజ్ ప్రతాప్ అభ్యంతరం తెలిపారు. ఆధారరహితంగా వదంతులు వ్యాప్తి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ కుట్ర వెనక మహువా నియోజకవర్గ ఆర్జేడీ ఎమ్మెల్యే ముఖేశ్ రోషన్ ఉన్నాడన్నారు. తన సోదరుడు తేజస్వీ యాదవ్‌కు సన్నిహితులైన పలువురు ఆర్జేడీ నేతలు తన రాజకీయ జీవితాన్ని దెబ్బతీయడానికి కుట్ర పన్నుతున్నారని చెప్పారు. అందులో భాగంగానే ఓ మహిళతో తనకు అక్రమ సంబంధం ఉన్నట్లు తప్పుడు వార్తలు సృష్టించి పార్టీ నుంచి బహిష్కరించేలా చేశారని తేజ్ ప్రతాప్ ఆరోపించారు. ఇప్పుడు ఆ మహిళకు కుమార్తె పుట్టినట్లు వస్తున్న వార్తలు తనను తీవ్ర వేదనకు గురి చేస్తున్నాయన్నారు. ఈ విషయంపై కోర్టుకు వెళ్తానని తెలిపారు. తేజ్ ప్రతాప్ 2018లో బీహార్ మాజీ ముఖ్యమంత్రి దరోగా రాయ్ మనవరాలు ఐశ్వర్యను వివాహం చేసుకున్నారు.అయితే వీరి మధ్య విభేదాలు రావడంతో కొన్నేళ్లుగా విడిగా ఉంటున్నారు. ఇటీవల జరిగిన బీహార్ ఎన్నికల సమయంలో తేజ్ ప్రతాప్ ఫేస్‌బుక్‌లో ఆయన ఒక మహిళతో ఉన్న ఫొటో ప్రత్యక్షమైంది. ఆమె పేరు అనుష్క యాదవ్ అని, గత 12 ఏళ్లుగా తాము రిలేషన్‌లో ఉన్నట్లు ఆ పోస్టులో ఉండడంతో అది అప్పట్లో వైరల్‌గా మారింది. దీనిపై తేజ్‌ప్రతాప్ స్పందిస్తూ.. ఎవరో తన సోషల్ మీడియా ఖాతాను హ్యాక్ చేశారని అన్నారు. ఆ పోస్టులోని ఫొటో సైతం ఎడిట్ చేసినదేనని చెప్పారు. ఈ క్రమంలో ఇప్పుడు వారికి కుమార్తె పుట్టినట్లు వార్తలు రావడం గమనార్హం.

# తిరుమల లడ్డూ కౌంటర్లలో ఆన్‌లైన్ పేమెంట్

**క్యూఆర్ కోడ్‌తో విక్రయానికి యోచన**

తిరుమల,,**ఫిబ్రవరి 9 ప్రజావినికిడి,**

శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చిన భక్తులు సులభంగా లడ్డూలు పొందేలా టీటీడీ ఆలోచనలు చేస్తోంది. లడ్డూ విక్రయ కేంద్రంలోని ప్రతి కౌంటర్ వద్ద యూపీఐ పేమెంట్‌కు అవకాశం కల్పించనుంది. దీంతో చిల్లర కోసం వెతుక్కునే పనిలేకుండా పోనుంది. అలాగే ఆన్‌లౌన్ పేమెంట్‌తో నగదు లెక్కింపు సమసయా తీరనుందని అంటున్నారు. ఏటా లడ్డూల విక్రయాలు భారీగా పెరుగుతున్నాయి. కౌంటర్ వద్ద భక్తులు నగదు చెల్లించి లడ్డూలు పొందుతున్నారు. శ్రీవారి ఆల యం వెనుకభాగంలోని లడ్డూ విక్రయ కేంద్రంలో గతేడాది కియోస్క్ యంత్రాలను టీటీడీ అందుబాటులోకి తెచ్చింది. ఇటీవల యూపీఐ పేమెంట్లు చేసే వారి సంఖ్య పెరిగిన క్రమంలో ఈ నూతన యంత్రాలను అందుబాటులో ఉంచింది. కావాల్సిన లడ్డూల సంఖ్య ఎంపిక చేసి యూపీఐ ద్వారా పేమెంట్ చేస్తే వచ్చే రశీదు ఆధారంగా కౌంటర్‌లో లడ్డూలు పొందవచ్చు. అయితే, ఈ యంత్రాల వద్ద ఇటీవల రద్దీ అధికం కావడం, యంత్రాల్లో సాంకేతిక ఇబ్బందులు, మళ్లీ లడ్డూల కోసం కౌంటర్ క్యూలైన్లలో నిలబడడం తదితర కారణాల నేపథ్యంలో కౌంటర్ల వద్దే పేమెంట్ క్యూఆర్ కోడ్ బోర్డులను ఏర్పాటు చేయాలని అధికారులు యోచిస్తున్నారు. తద్వారా అదనంగా కియోస్క్ యంత్రాల ముందు నిలబడే అవసరం ఉండదని, నేరుగా కౌంటర్‌లోనే లడ్డూలు పొందవచ్చని అభిప్రాయపడుతున్నారు. ఈ సర్వీసును ఇచ్చేందుకు ఓ బ్యాంక్ కూడా ముందుకు వచ్చినట్టు సమాచారం. తొలుత ప్రయోగాత్మకంగా కొన్ని కౌంటర్లలో ఈ విధానాన్ని అమలుచేసి వచ్చే ఫలితాలను బట్టి అన్ని కౌంటర్ల వద్ద ఏర్పాటు చేయాలని టీటీడీ అధికారులు

# నమీబియాతో తలపడేందుకు సిద్ధమవుతోన్న టీమిండియా



టీమిండియా తొలి మ్యాచ్ లో అమెరికాతో తలపడి విజయం సాధించింది. ఇక రెండో మ్యాచ్ లో నమీబియాతో తలపడేందుకు సిద్ధమవుతోంది. ఈ క్రమంలో తొలి మ్యాచ్ లో చోటు దక్కని ఇద్దరి ప్లేయర్లు రెండో మ్యాచ్ లో ఆడే అవకాశం ఉందని వార్తలు వినిపిస్తున్నాయి. కోచ్ గంభీర్ కూడా ఈ ఇద్దరిని ఆడించాలని ఫిక్స్ అయినట్లు తెలుస్తోంది. ప్రాక్టీస్ లో ఈ ఇద్దరు టీమిండియా యాజమాన్యాన్ని ఆకట్టుకున్నారని, అందుకే నమీబియాతో ఆడించాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆ ఇద్దరు ఎవరో ఇప్పుడు చూద్దాం.. ప్రస్తుతం లీగ్ దశ మ్యాచ్ లు జరుగుతున్నాయి. అన్ని జట్లు కూడా తమ స్క్వాడ్ లను బలోపేతం చేసేందుకు బెంచ్ ఆటగాల్లకు కూడా అవకాశాలు ఇవ్వాలని చూస్తోంది. ఈ క్రమంలో టీమిండియా కూడా తమ బెంచ్ బలాన్ని టెస్ట్ చేయాలని చూస్తోంది. అందుకే సూపర్ 8 కు ముందు బెంచ్ ఆటగాళ్లను బరిలోకి దించనుంది. ఫిబ్రవరి 12న ఢిల్లీలో నమీబియాతో జరిగే తదుపరి మ్యాచ్ కు ముందు ప్లేయింగ్ 11లో మార్పు జరగనుంది. తొలి మ్యాచ్ మిస్సయిన ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా జట్టులోకి రావడం ఖాయమైంది. మహ్మద్ సిరాజ్ స్థానంలో బుమ్రా రావొచ్చని భావిస్తున్నారు. కానీ తొలి మ్యాచ్ లో సిరాజ్ అద్భుతంగా ఆకట్టుకున్నాడు. మరి నమీబియాతో సిరాజ్ ను తప్పించే ప్రయత్నం చేస్తారా లేదా అని చూడాలి. అలాగే, రింకూ సింగ్ స్థానంలో సంజూ శాంసన్ కు అవకాశం ఇవ్వవచ్చని తెలుస్తోంది. అమెరికాతో జరిగిన మ్యాచ్ లో రింకూ విఫలమైన సంగతి తెలిసిందే. దీంతో లీగ్ దశలోనే కాంబినేషన్ ప్రయత్నాలు చేసేందుకు గంభీర్ సంచలన నిర్ణయాలు తీసుకునే ఛాన్స్ ఉంది. బుమ్రా స్థానంలో ప్లేయింగ్ 11లోకి వచ్చిన సిరాజ్.. కీలక దశలో అమెరికా 2 వికెట్లు పడగొట్టి, భారత జట్టును ఆధిక్యంలోకి తీసుకెళ్లాడు. తన 4 ఓవర్లలో 29 పరుగులు ఇచ్చి 3 వికెట్లు పడగొట్టాడు. మరోవైపు రింకూ సింగ్ కేవలం 14 బంతుల్లో 6 పరుగులు మాత్రమే చేశాడు.భారత జట్టు తదుపరి మ్యాచ్ లను పరిశీలిస్తే.. ఫిబ్రవరి 12 న నమీబియాతో, ఫిబ్రవరి 15 న పాకిస్తాన్ జట్టుతో, ఇక చివరి మ్యాచ్ ఫిబ్రవరి 18న నెదర్లాండ్స్ తో తలపడనుంది. ముఖ్యంగా నమీబియాతో మ్యాచ్ లో ప్రయోగాలకే పట్టం కట్టేందుకు గంభీర్ సిద్ధమైనట్లు తెలుస్తుంది. ఆ తర్వాత పాకిస్తాన జట్టుతో మ్యాచ్ జరుగుతుందా లేదా తెలియదు. ఒకవేళ జరిగితే, దాయాదిపై బలమైన జట్టుతో బరిలోకి దిగాలని గంభీర్ చూస్తున్నాడు.



## ఒమన్‌పై జింబాబ్వే విజయం

టీ20 వరల్డ్ కప్ 2026లో భాగంగా శ్రీలంకలోని కొలంబో వేదికగా సోమవారం జరిగిన జింబాబ్వే--ఒమన్ మ్యాచ్‌లో జింబాబ్వే జట్టు అద్భుత ప్రదర్శనతో ఎనిమిది వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. బౌలింగ్‌లో కట్టుదిట్టమైన ప్రదర్శన, బ్యాటింగ్‌లో ధాటైన ఆటతో ప్రత్యర్థిని చిత్తుగా ఓడించి కీలక పాయింట్లు దక్కించుకుంది. టాస్ గెలిచిన జింబాబ్వే కెప్టెన్ ముందుగా బౌలింగ్ ఎంచుకోవడంతో ఒమన్ జట్టు తొలుత బ్యాటింగ్‌కు దిగింది. అయితే ప్రారంభం నుంచే జింబాబ్వే బౌలర్లు ఒత్తిడి పెంచడంతో ఒమన్ బ్యాటింగ్ పూర్తిగా కుదేలైంది. పవర్‌ప్లేలోనే వికెట్లు వరుసగా పడిపోవడంతో స్కోరు బోర్డు నెమ్మదించింది. టాప్ ఆర్డర్ బ్యాటర్లు పెద్దగా రాణించలేక సింగిల్ డిజిట్ స్కోర్లకే వెనుదిరగడంతో జట్టు కష్టాల్లో పడింది.అమీర్ ఖలీమ్ (5), జతీందర్ సింగ్ (5), హమ్మద్ మీర్జా (0), కరణ్ సోనావాలే (0), వసీమ్ అలీ (3) వరుసగా ఔటవడంతో ఒమన్ 30 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయింది. ఈ దశలో వినాయక్ శుక్లా మాత్రం ఓ వైపు నిలబడి జట్టును ఆదుకునే ప్రయత్నం చేశాడు. అతడు 28 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. సుఫ్యాన్ మెహమూద్ 25 పరుగులు, నదీమ్ ఖాన్ 20 పరుగులు చేయడంతో కొంతమేర స్కోరు పెరిగింది. వినాయక్ శుక్లా-- సుఫ్యాన్ మెహమూద్ జంట ఆరో వికెట్‌కు విలువైన భాగస్వామ్యం నెలకొల్పినా, మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. దీంతో ఒమన్ జట్టు 19.5 ఓవర్లలో 103 పరుగులకే ఆలౌటైంది.జింబాబ్వే బౌలింగ్ విభాగంలో రిచర్డ్ నగరవ, బ్లెస్సింగ్ ముజరబానీ, బ్రాడ్ ఎవాన్స్ అద్భుతంగా బౌలింగ్ చేసి తలో మూడు వికెట్లు పడగొట్టారు. సికందర్ రజా ఒక వికెట్ సాధించాడు. కట్టుదిట్టమైన లైన్ అండ్ లెంగ్త్‌తో ఒమన్ బ్యాటర్లను పూర్తిగా అదుపులో ఉంచారు. 104 పరుగుల స్వల్ప లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన జింబాబ్వే ఆరంభం నుంచే దూకుడు ప్రదర్శించింది. ఓపెనర్లు వేగంగా పరుగులు రాబట్టి ఒమన్ బౌలర్లపై ఒత్తిడి తెచ్చారు.

## చరిత్ర సృష్టించిన స్కాట్లాండ్

### - ఇటలీపై 207 పరుగుల భారీ స్కోర్



టీ20 వరల్డ్‌కప్‌లో అనూహ్యంగా అవకాశం దక్కించుకున్న పసికూన స్కాట్లాండ్ చరిత్ర సృష్టించింది. సోమవారం ఇటలీతో జరిగిన మ్యాచ్‌లో స్కాట్లాండ్ 207 పరుగులు చేసింది. దీంతో టీ20 వరల్డ్‌కప్ చరిత్రలో అరుదైన ఘనత సాధించింది. అదీనూ తాము ఈ టోర్నీలో ఆడిన రెండో మ్యాచ్‌లోనే ఈ రికార్డు కొట్టడం విశేషం. మరి ఆ రికార్డ్ ఏంటంటే ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన స్కాట్లాండ్ బ్యాటర్లు ధనాధన్ ఇన్నింగ్స్‌తో రెచ్చిపోయారు. ఓపెనర్ జార్జ్ మున్సీ (84 పరుగులు), బ్రెండన్ మెక్‌ముల్లెన్ (41 పరుగులు, 18 బంతుల్లోనే), మైకెల్ లీస్క్ (22 పరుగులు, 5 బంతుల్లోనే) రఫ్ఫాడించారు. మిచెల్ జోన్స్ (37 పరుగులు) రాణించాడు. స్కాట్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 207 పరుగులు చేసింది. దీంతో టీ20 వరల్డ్‌కప్‌లో 200ం పరుగులు చేసిన తొలి అసోసియేట్ టీమ్ (టెస్టు హోదా లేని జట్టు)గా రికార్డు సృష్టించింది. ఈ క్రమంలోనే యూఎస్ఏ (197-3) రికార్డ్‌ను బ్రేక్ చేసింది. 2024లో కెనడాపై యూఎస్ఏ 197-3 స్కోర్ చేసింది. ఈ మ్యాచ్‌కు ముందు ఇదే టీ20 వరల్డ్‌కప్‌లో అసోసియేట్ టీమ్ చేసిన అత్యధిక స్కోర్‌గా ఉంది. తాజాగా ఆ రికార్డ్‌ను స్కాట్లాండ్ బ్రేక్ చేసింది. ఇక మ్యాచ్ విషయానికొస్తే, స్కాట్లాండ్ 73 పరుగుల భారీ తేడాతో నెగ్గి ఈ టోర్నీలో బోణీ కొట్టింది. 208 పరుగుల ఛేదనలో ఇటలీ 16.4 ఓవర్లలో 134 పరుగులు చేసింది. ఛేదనలో తొలి బంతికే ఓపెనర్ జస్టిన్ మోస్కా (0) లీస్క్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. బెన్ మానేటి (52 పరుగులు) హాఫ్ సెంచరీతో అదరగొట్టాడు. హ్యారీ మానేటి (37 పరుగులు), జేజే సమ్స్ (22 పరుగులు) రాణించినా మాత్రమే రాణించారు. అయితే 12 ఓవర్లు ముగిసేసరికి ఇటలీ 114-3తో పటిష్ఠంగానే నిలిచింది.కానీ, ఆ తర్వాతే అసలు ఆట మొదలైంది. స్కాట్లాండ్ బౌలర్లు పట్టుబిగించి వరుసగా వికెట్లు కూల్చారు. వరుసగా 14 ఓవర్లో ఒకటి, 15వ ఓవర్లో రెండు, 16 ఓవర్లో ఒకటి, 17వ ఓవర్లో రెండు వికెట్లు పడ్డాయి.

## ఐసీసీ ముందు పాకిస్తాన్ గొంతెమ్మ కోరికలు

టి20 ప్రపంచకప్ 2026 ఘనంగా ఆరంభమైంది. ఈసారి 20 జట్లతో టోర్నీ జరుగుతోంది. తొలి రెండు రోజుల్లో పసికూన జట్లు పెద్ద జట్లను దాదాపుగా ఓడించేంత పని చేశాయి. పాకిస్తాన్‌ను నెదర్లాండ్స్.. భారత్‌ను అమెరికా.. ఇంగ్లండ్‌ను నేపాల్ హడలెత్తించాయి. పాకిస్తాన్, ఇంగ్లండ్ అయితే త్రుటిలో ఓటముల నుంచి తప్పించుకున్నాయి. ఒకపక్క టి20 ప్రపంచకప్ జరుగుతుంటే మరోపక్క.. భారత్, పాకిస్తాన్ మ్యాచ్‌పై అనిశ్చితి ఇంకా నెలకొనే ఉంది. భారత్, పాకిస్తాన్ జట్లు గ్రూప్ 'ఎ'లో ఉన్నాయి. ఈ రెండు జట్ల మధ్య ఫిబ్రవరి 15న కొలంబో వేదికగా మ్యాచ్ జరగాల్సి ఉంది. అయితే ఈ మ్యాచ్‌ను తాము బాయ్‌కాట్ చేస్తున్నట్లుగా పాకిస్తాన్ క్రికెట్ బోర్డు ఇప్పటికే ప్రకటించింది. అయితే ఈ మ్యాచ్ ఆర్థిక విషయాలతో ముడిపడి ఉంది. దాంతో షెడ్యూల్ ప్రకారమే భారత్, పాకిస్తాన్ మ్యాచ్ జరిగేందుకు ఐసీసీ కృషి చేస్తుంది.ఈ క్రమంలో ఐసీసీ మధ్యవర్తిగా.. పీసీబీ, బీసీసీఐల మధ్య సమావేశం జరిగింది. ఈ సమస్యను పరిష్కరించడానికి ఆదివారం (ఫిబ్రవరి 08) ఐసీసీ ప్రతినిధులు లాహోర్‌లో పాకిస్థాన్ క్రికెట్ బోర్డుతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ మీటింగ్‌లో పాక్ ప్రభుత్వం తరపున పీసీబీ మూడు ప్రధాన డిమాండ్లను ఐసీసీ ముందు ఉంచింది. అయితే ఈ మూడు డిమాండ్లు పాకిస్థాన్ కోసం కాకుండా, టోర్నమెంట్ నుంచి తప్పుకున్న బంగ్లాదేశ్ కోసం ఉండటం గమనార్హం.బంగ్లాదేశ్‌కు నష్ట పరిహారం చెల్లించడం. టి20 ప్రపంచకప్ నుంచి తప్పుకున్న బంగ్లాదేశ్‌కు నష్టపరిహారం చెల్లించాలంటూ పీసీబీ కోరింది. అంతేకాకుండా ఈ నష్టపరిహారాన్ని భారీ మొత్తంలో ఇవ్వాలంటూ డిమాండ్ చేసింది.ప్రపంచకప్‌లో బంగ్లాదేశ్ ఆడకపోయినా.. ఆ జట్టు ప్లేయర్లకు మ్యాచ్ ఫీజులను చెల్లించాలంటూ కోరిందని సమాచారం. ఇది కాస్త విడ్డూరంగా అనిపిస్తుంది. వారు ఆడకపోయినా ఆడినట్లుగా భావించి పార్టిసిపేషన్ ఫీజును చెల్లించడం ఏంటంటూ ఐసీసీ అధికారులు ముక్కున వేలేసుకున్నట్లు సమాచారం. భవిష్యత్తులో ఐసీసీ టోర్నీలను బంగ్లాదేశ్‌లో హోస్ట్ చేసేలా హామీ ఇవ్వాలని పాకిస్తాన్ కోరినట్లు సమాచారం. 2026 టి20 ప్రపంచకప్ నుంచి బంగ్లాదేశ్ తప్పుకోవడంతో ఐసీసీ ఆగ్రహంతో ఉంది. కొన్నేళ్ల పాటు బంగ్లాదేశ్‌లో ఎటువంటి ఐసీసీ టోర్నీలను నిర్వహించకూడదనే ఉద్దేశంలో ఉన్నట్లు వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో పాకిస్తాన్ ఈ డిమాండ్ చేయడం విచిత్రం. ఈ మూడు డిమాండ్లతో బంగ్లాదేశ్ ప్రజల దృష్టిలో హీరోల్లా నిలవాలనే ఉద్దేశంలో పాకిస్తాన్ ఉన్నట్లు స్పష్టంగా అర్థం అవుతుంది.



## వైభవ్ సూర్యవంశీని టీమిండియాలోకి తీసుకోండి

**కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ డిమాండ్**

టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీని అంతర్జాతీయ క్రికెట్‌లో ఆడించాలని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ డిమాండ్ చేశాడు. అద్వితీయమైన ప్రదర్శనతో అదరగొడుతున్న ఈ 14 ఏళ్ల కుర్రాడిని వీలైనంత త్వరగా భారత సీనియర్ జట్టులోకి తీసుకోవాలని ట్వీట్ చేశాడు. అండర్ 19 ప్రపంచకప్ 2026లో భాగంగా ఇంగ్లండ్‌తో జరిగిన ఫైనల్లో వైభవ్ సూర్యవంశీ భారీ శతకంతో చెలరేగిన సంగతి తెలిసిందే.80 బంతుల్లో 15 ఫోర్లు, 15 సిక్స్‌లతో 175 పరుగులు చేసిన వైభవ్ సూర్యవంశీ.. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుతో పాటు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డ్ గెలుచుకున్నాడు. 15 సిక్సులు, 15 ఫోర్లతోనే 150 పరుగులు చేసిన వైభవ్ సూర్యవంశీపై సోషల్ మీడియా వేదికగా ప్రశంసల జల్లు కురుస్తోంది.



## కోలుకుంటున్న బుమ్రా, అభిషేక్ శర్మ



టీ20 వరల్డ్ కప్ 2026ను టీమిండియా విజయంతో ప్రారంభించింది. అయితే అతికష్టమ్మీద తొలి మ్యాచులో అమెరికాపై భారత జట్టు 29 పరుగుల తేడాతో నెగ్గిందని తెలిసిందే. అయితే నమీబియాతో మ్యాచ్‌కు ముందు టీమిండియాకు ఓ సవాల్ ఎదురైంది. తరువాత మ్యాచ్‌లో గత మ్యాచ్ స్టార్ కు అవకాశం దక్కపోవచ్చు. మహమ్మద్ సిరాజ్ తరువాత మ్యాచ్ ఆడే అవకాశాలు తక్కువగా ఉన్నాయి. అభిషేక్ శర్మ ఆరోగ్యం కూడా బాగాలేదని, మరోవైపు జస్ప్రీత్ బుమ్రా కూడా అనారోగ్యం కారణంగానే తొలి మ్యాచ్ ఆడలేదని తెలిసిందే. భారత క్రికెట్ జట్టు లో వరుస విజయాలు సాధిస్తున్న జట్టుగా నిలిచింది. గత వరల్డ్ కప్ లో ఒక్క ఓటమి కూడా లేకుండా రోహిత్ శర్మ జట్టుకు ట్రోఫీని అందించాడు. ఈ వరల్డ్ కప్ తొలి మ్యాచులో భారత బ్యాటర్లు అమెరికా బౌలర్లను ఎదుర్కోలేక ఇబ్బంది పడ్డారు. అయితే కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌ను మినహాయిస్తే, మరే ఇతర బ్యాటర్ అంతగా రాణించలేదు. అభిషేక్ శర్మ, శివమ్ దూబే గోల్డెన్ డక్ కాగా, అభిషేక్ ఆ తర్వాత ఫీల్డింగ్ చేయడానికి కూడా ఫీల్డ్ లోకి దిగలేదు. అభిషేక్ ఇంకా పూర్తిగా కోలుకోలేదని అతడికి కడుపునొప్పి, అస్వస్థత అని సూర్యకుమార్ ధృవీకరించాడు. వాతావరణం కారణంగా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాకు జ్వరంతో బాధ పడుతున్నాడు. మరోవైపు అభిషేక్ పరిస్థితి దాదాపు అంతేనని సూర్యకుమార్ చెప్పాడు. అయితే, అభిషేక్‌కు కడుపు నొప్పి ఉందని, నెక్ట్స్ మ్యాచ్ నమీబియాతో బరిలోకి దిగుతాడని సిరాజ్ తెలిపాడు. అంతా బాగానే ఉంది, క

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ప్రేమికుల రోజున చరణ్ మాస్ ట్రీట్!

## 'పెద్ది' సెకండ్ సింగిల్‌కు ముహూర్తం..



మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'పెద్ది'పై అంచనాలు ఆకాశాన్ని అంటుతున్నాయి. 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ రూరల్ స్పోర్ట్స్ డ్రామా నుంచి రాబోయే ప్రతి అప్‌డేట్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే విడుదలైన తొలి పాట 'చికిరి చికిరి' సృష్టించిన ప్రభంజనం అంతా ఇంతా కాదు. ఇప్పుడు ఈ చిత్రం నుంచి రెండో పాట విడుదలకు మేకర్స్ సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఫిలింనగర్ వర్గాల సమాచారం ప్రకారం 'పెద్ది' రెండో పాటను ప్రేమికుల దినోత్సవం (వాలంటైన్స్ డే) సందర్భంగా ఈ నెల 14న విడుదల చేయాలని చిత్ర బృందం ప్లాన్ చేస్తోంది. ఈ పాట రామ్‌చరణ్ క్యారెక్టర్‌ను పరిచయం చేసే పవర్‌ఫుల్ ఇంట్రడక్షన్ సాంగ్‌గా ఉండబోతోందని సమాచారం. చరణ్ మాస్ ఎనర్జీని, పాత్ర స్వభావాన్ని గ్రాండ్‌గా ఎలివేట్ చేసేలా ఈ గీతాన్ని సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ స్వరపరిచినట్లు తెలుస్తోంది. ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ ఈ పాటకు నృత్యాలు సమకూర్చడం అంచనాలను మరింత పెంచుతోంది. ఈ పాటలో చరణ్ డాన్స్ మూమెంట్స్ అభిమానులకు కనుల పండుగ చేయనున్నాయని టాక్ వినిపిస్తోంది.

వాస్తవానికి ఈ పాటను సంక్రాంతి కానుకగా విడుదల చేయాలని భావించినప్పటికీ, కొన్ని కారణాల వల్ల వాయిదా పడింది. ఇప్పుడు వాలంటైన్స్ డేకి రిలీజ్ చేయాలనే నిర్ణయం సినిమాపై మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. దర్శకుడు బుచ్చిబాబు సైతం ఈ పాట అభిమానులకు ఒక బ్లాస్ట్‌లా ఉంటుందని సంకేతాలు ఇచ్చారు.

# హైదరాబాదులో సమావేశమైన అల్లు అర్జున్ అభిమాన సంఘం సభ్యులు




అసోసియేషన్ ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు, అభిమానుల మధ్య ఐక్యతను పెంపొందేంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు. ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు హైదరాబాద్‌లో నిన్న విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. రెండు తెలుగు రాష్ట్రాల కమిటీ సభ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు శివ శంకర్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అంజి యాదవ్ అధ్యక్షతన సమావేశం జరిగింది. రాబోయే రోజుల్లో ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లా, మండల, టౌన్ స్థాయి కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు వారు ప్రకటించారు. అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు సమావేశంలో స్టేట్ లెవల్ కమిటీతో పాటు జిల్లా, టౌన్ స్థాయి కమిటీల ఏర్పాటు అంశంపై చర్చించారు. ఈ కమిటీలు భవిష్యత్తులో ఫ్యాన్స్ అసోసియేషన్ కార్యక్రమాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తాయని నేతలు తెలిపారు. అలాగే ఫ్యాన్స్ అసోసియేషన్ ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం, అభిమానుల మధ్య ఐక్యతను పెంపొందించడం వంటి లక్ష్యాలతో ప్రణాళికలు రూపొందించారు. అల్లు అర్జున్ ప్రతిభ, క్రమశిక్షణ, విలువలను ప్రతిబింబించేలా అసోసియేషన్ కార్యకలాపాలు ఉండాలని వారు సూచించారు. టాలీవుడ్‌లో ఇప్పటికే చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, మహేష్ బాబు, ఎన్టీఆర్, ప్రభాస్ వంటి స్టార్ హీరోలకు ఫ్యాన్స్ అసోసియేషన్స్ ఉన్నాయి. కొన్నేళ్లుగా అవి సక్రమంగా కొనసాగుతున్నాయి. ఇప్పుడు పాన్ ఇండియా స్టార్ అల్లు అర్జున్ కూడా తన అభిమానుల కోసం ప్రత్యేకంగా బలమైన ఫ్యాన్స్ సైన్యాన్ని సిద్ధం చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇక 'పుష్ప 2' విడుదల సమయంలో సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటన సందర్భంగా అల్లు అర్జున్ తరఫున ప్రజలకు విషయాలను సమర్థవంతంగా చేరవేసే వ్యవస్థ బలహీనంగా కనిపించిందనే చర్చ కూడా జరిగింది. ఈ నేపథ్యంలో ఫ్యాన్స్ అసోసియేషన్‌ను మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని అల్లు అర్జున్ గుర్తించారని అభిమానులు భావిస్తున్నారు.

# 2027 సంక్రాంతికి సోగ్గాళ్లు...

## అన్నపూర్ణ స్టూడియోస్ ఆసక్తికర అప్ డేట్




కింగ్ నాగార్జున అభిమానులకు అన్నపూర్ణ స్టూడియోస్ అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చింది. 'బంగార్రాజు' ఫ్రాంచైజీలో రాబోయే సినిమా కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న నేపథ్యంలో, ఏకంగా రిలీజ్ డేట్‌నే ప్రకటించి ఆశ్చర్యపరిచింది. 2027 సంక్రాంతి కానుకగా జనవరి 15న ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నట్లు అధికారికంగా వెల్లడించింది. ఆదివారం అన్నపూర్ణ స్టూడియోస్ తమ సోషల్ మీడియా ఖాతాలో ఒక ఆసక్తికర పోస్ట్ చేసింది. "వాసివాడి తస్సాదియ్యా.. వచ్చే 15న జనవరి 2027 సంక్రాంతికి సోగ్గాళ్లు వస్తే పండగ ఇంకా కలర్ ఫుల్‌గా ఉంటాది కదా? డేట్ మార్క్ చేసుకోండి" అంటూ పేర్కొంది. ఈ పోస్ట్‌తో, ఇది 'సోగ్గాడే చిన్నినాయనా', 'బంగార్రాజు' చిత్రాల వరుసలో రాబోయే సినిమా అని స్పష్టమైంది. 'బంగార్రాజు' సినిమాలో నాగార్జున ఉపయోగించిన "వాసివాడి తస్సాదియ్యా" అనే డైలాగ్ ఎంత పాపులర్ అయిందో తెలిసిందే. గత చిత్రాలకు దర్శకత్వం వహించిన కల్యాణ్ కృష్ణ కురసాలనే ఈ ప్రాజెక్టును కూడా డైరెక్ట్ చేయనున్నట్లు తెలుస్తోంది. అయితే ఈసారి 'సోగ్గాళ్లు' (బహువచనం) అని పేర్కొనడంతో నాగార్జునతో పాటు అక్కినేని నాగచైతన్య లేదా అఖిల్ కూడా నటించవచ్చనే ప్రచారం ఊపందుకుంది. ఇదే జరిగితే అక్కినేని అభిమానులకు పండగే అని చెప్పాలి. దాదాపు ఏడాది ముందుగానే 2027 సంక్రాంతి వంటి కీలకమైన ఫెస్టివల్ స్లాట్‌ను ఖరారు చేయడం ఇండస్ట్రీలో ఆసక్తి రేపుతోంది. అప్పటికే ఆ పండగ బరిలో ఇతర సీనియర్ హీరోల సినిమాలు కూడా ఉన్నట్లు వార్తలు వస్తుండటంతో బాక్సాఫీస్ వద్ద పోటీ రసవత్తరంగా ఉండే అవకాశం ఉంది. సినిమా టైటిల్, పూర్తి నటీనటుల వివరాలపై అధికారిక ప్రకటన కోసం ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు.

# ఇమాన్వి క్రేజ్..

## తొలి సినిమా విడుదల కాకముందే మరో బిగ్ ప్రాజెక్టులో ఛాన్స్!

ఎటువంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టే అమ్మాయిలకు హీరోయిన్గా అవకాశం మొదట చిన్న సినిమాలలోనే లభిస్తుంది. ఇది అందరికీ తెలిసిన విషయమే. ఒకవేళ బ్యాక్ గ్రౌండ్ ఉంటే మాత్రం స్టార్ హీరోల సినిమాలలో అవకాశాలు లభిస్తాయి. కానీ ఇక్కడ ఒక సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ కి సెలబ్రిటీలతో పెద్దగా టచ్ లేకపోయినా ఏకంగా పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ తో తొలిసినిమా చేసే అవకాశం లభించడంతో యావత్ సినీ పరిశ్రమ ఒక్కసారిగా ఆశ్చర్యపోయింది. అసలు ఆమెను ఎవరు? ఎందుకు ఆమెను ఎంపిక చేసుకున్నారు? ఆమెలో ఉన్న స్పెషాలిటీ ఏంటి? ఎక్కడి నుంచి పట్టుకొచ్చారు? ఇలా పలు రకాల అనుమానాలు వ్యక్తం చేశారు. వాస్తవానికి హీరోయిన్స్ ని ఎంపిక చేసుకునే విషయంలో డైరెక్టర్ హను రాఘవపూడి ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ఉంటారు ముఖ్యంగా ఆయన హీరోయిన్స్ ను ఎంపిక చేసుకునే విధానం కూడా అందరిని ఆలోచింపచేస్తుంది. ఎందుకంటే ఆయన ఇదివరకే సీతారామం సినిమాలో మృణాల్ ఠాకూర్ ను ఎంపిక చేసుకొని ఆమెకు ఊహించని పాపులారిటీ అందించారు. ముఖ్యంగా తన అద్భుతమైన నటనతో అందరిని మెప్పించింది. పైగా ఆ పాత్రకు మృణాల్ తప్ప మరొకరు నటించలేరు అనే అభిప్రాయానికి వచ్చారు. అలాంటి ఈయన ఇప్పుడు సోషల్ మీడియా ఇన్ఫ్లు యెన్సర్ సినిమాలో హీరోయిన్ గా ఎంపిక చేయడంతోనే మొదట్లో అనుమానాలు వ్యక్తమైనా.. ఈమె ఇంస్టా ప్రొఫైల్ చూసిన తరువాతే అందరూ నిర్ధారణకు వచ్చేశారు..

దీనికి తోడు ఆమె ముఖ కవళికలు కూడా ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. పైగా ఈమె గొప్ప క్లాసికల్ డాన్సర్ కూడా. ఇక ఈమె థియేటర్ లో తెరపై చేయబోయే సందడి కోసం అభిమానులు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు.. ఇదిలా ఉండగా రెబల్ స్టార్ ప్రభాస్ సినిమాలో అవకాశం లభించడమే ఒక గొప్ప అవకాశం అయితే ఇంకా ఈ సినిమా విడుదల కానేలేదు అప్పుడే మరో బడా ప్రాజెక్టులో అవకాశం లభించడంతో ఇమాన్వి క్రేజ్ మామూలుగా లేదుగా అంటూ అభిమానులు కూడా కామెంట్లు చేస్తున్నారు.



# స్పిరిట్ నుంచి ప్రకాశ్ రాజ్ తప్పుకున్నారా..?

ప్రభాస్, సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో రూపొందుతున్న 'స్పిరిట్' నుంచి తాజాగా ఓ కీలక వార్త సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తోంది. ముఖ్యంగా ప్రభాస్ కెరీర్‌లో తొలిసారి ఐపీఎస్ పాత్రలో నటిస్తున్నాడన్న టాక్‌తో ఈ మూవీపై ఆసక్తి మరింత పెరిగింది. ఈ సినిమా నుంచి ప్రకాశ్ రాజ్ తప్పుకున్నట్లు పుకార్లు షికారు చేస్తున్నాయి. గతంలో ప్రభాస్ – ప్రకాశ్ రాజ్ మధ్య సన్నివేశాలతో షూటింగ్ కూడా మొదలైందని టాక్ వచ్చింది. కానీ ఇప్పుడు తాజాగా జరుగుతున్న ప్రచారం ప్రకారం.. ప్రకాశ్ రాజ్ ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ఇందులో నిజమెంత అన్నది ఇంకా అధికారికంగా తెలియాల్సి ఉంది. గతంలో విడుదలైన వాయిస్ టీజర్ ద్వారా ప్రకాశ్ రాజ్ పాత్రకు సినిమాలో కీలక ప్రాధాన్యం ఉంటుందని అభిమానులు భావించారు. ఈ నేపథ్యంలో ఆయన తప్పుకున్నారనే వార్త నిజమైతే మూవీపై ప్రభావం పడే అవకాశం ఉందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. మరి ఈ వదంతులపై మేకర్స్ ఎలా స్పందిస్తారో చూడాలి. ఇక ఈ క్రేజీ ప్రాజెక్ట్ విడుదల తేదీ విషయానికి వస్తే.. 2027 మార్చి 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు ఇప్పటికే చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. ఈ మూవీలో ప్రభాస్ సరసన తృప్తి దిమ్రి హీరోయిన్‌గా నటిస్తుండగా, బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్ కీలక పాత్రలో కనిపించనున్నాడు. ఈ మూవీకి హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం అందిస్తుండగా, భద్రకాళి పిక్చర్స్, టీ – సిరీస్ బ్యానర్లపై నిర్మాణం జరుగుతోంది.



# 3 నెలల తేడా.. రెండు చిత్రాలతో రౌడీ హీరో..



విజయ్ దేవరకొండ అభిమానులకు 2026 నిజంగా ఒక మెమొరబుల్ ఇయర్ కాబోతోంది. తనదైన మేనరిజంతో 'రౌడీ హీరో'గా ముద్ర వేయించుకున్న విజయ్, ఈ ఏడాది కేవలం మూడు నెలల వ్యవధిలోనే రెండు భారీ పాన్ ఇండియా చిత్రాలతో బాక్సాఫీస్ వద్ద సందడి చేయనున్నారు. భిన్నమైన కథా నేపథ్యాలు, క్రేజీ కాంబినేషన్లతో రాబోతున్న ఈ సినిమాల అప్‌డేట్స్ ఇప్పుడు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. ఈ ఏడాదంతా రౌడీ మేనియా కొనసాగడం ఖాయంగా కనిపిస్తోంది.

'రణబాలి'తో మళ్ళీ టాక్సీవాలా మ్యాజిక్: విజయ్ దేవరకొండ మరియు దర్శకుడు రాహుల్ సంకృత్యన్ కాంబినేషన్లో గతంలో వచ్చిన 'టాక్సీవాలా' ఎంతటి విజయాన్ని అందుకుందో మనందరికీ తెలిసిందే. ఇప్పుడు వీరిద్దరూ కలిసి మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలో 'రణబాలి' అనే ప్రతిష్టాత్మక సినిమాతో రాబోతున్నారు. ఈ సినిమాపై అంచనాలు పెరగడానికి మరో ప్రధాన కారణం, ఇందులో విజయ్ సరసన రష్మిక మందన్న హీరోయిన్‌గా నటిస్తుండటం. వీరిద్దరి ఆన్-స్క్రీన్ కెమిస్ట్రీకి ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇప్పటికే విడుదలైన టైటిల్ గ్లింప్స్ మరియు టీజర్ యూట్యూబ్‌లో రికార్డులు సృష్టిస్తూ ఫ్యాన్స్‌కు గూస్‌బంప్స్ తెప్పిస్తున్నాయి. పక్కా కమర్షియల్ మరియు ప్యాషనేట్ ఎలిమెంట్స్‌తో రూపొందుతున్న ఈ చిత్రం సెప్టెంబర్ 11న థియేటర్లలో సందడి చేయనుంది. 'రౌడీ జనార్థన'.. రవికిరణ్ కోలా డ్రీమ్ ప్రాజెక్ట్: సెప్టెంబర్‌లో రణబాలి అల్లరి ముగియకముందే, డిసెంబర్ నెలలో 'రౌడీ జనార్థన' సినిమాతో విజయ్ మరోసారి థియేటర్లకు రాబోతున్నారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ చిత్రానికి రవికిరణ్ కోలా దర్శకత్వం వహిస్తున్నారు. ఇది రవికిరణ్ కోలాకు ఒక డ్రీమ్ ప్రాజెక్ట్ కావడంతో, ఆయన ఈ సినిమాను ఒక బ్లాక్ బస్టర్ ప్రామిస్‌తో తెరకెక్కిస్తున్నారు. ఇటీవల విడుదలైన ఈ సినిమా టీజర్ కూడా పాన్ ఇండియా స్థాయిలో అందరి దృష్టిని ఆకర్షించింది. రణబాలిలో ఒకలా కనిపిస్తే, రౌడీ జనార్థనలో విజయ్ పూర్తి వైవిధ్యమైన పాత్రలో కనిపించబోతున్నారు. ఇలా స్వల్ప వ్యవధిలో రెండు విభిన్నమైన పాత్రలతో మెప్పించడం విజయ్ దేవరకొండకే సాధ్యమని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. బాక్సాఫీస్ వద్ద రౌడీ హీరో ప్రభంజనం : మొత్తానికి 2026లో విజయ్ దేవరకొండ తన సినిమాలతో టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద జాతర చేయబోతున్నారు. మూడు నెలల గ్యాప్‌లో రెండు భారీ ప్రాజెక్టులను రిలీజ్ చేయడం సాహసమే అయినా, ఆ సినిమాల కంటెంట్ మీద ఉన్న నమ్మకంతో చిత్ర యూనిట్ ముందుకు వెళ్తోంది. రాహుల్ సంకృత్యన్ మేకింగ్ స్టైల్, రవికిరణ్ కోలా విజన్..

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613